



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 143, పేజీలు - 08

మంగళవారం, ఆగష్టు 15, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







## దేశంలో ఎక్కువ సంపాదన తెలంగాణదే

### - కేంద్రం డేటా సంచలనం

హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) రాజకీయాలు వేరు, నిజాలు వేరు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోంది అన్నది నిజం. కేంద్రం తాజాగా బయటపెట్టిన డేటా తెలంగాణ ఏ రేంజ్‌లో దూసుకుపోతోందో తెలియజేస్తుంది. కేంద్రం గణాంకాల ప్రకారం భారత్‌లో ఇప్పుడు అత్యధికంగా సంపాదిస్తున్నది తెలంగాణ ప్రజలే. ఒక్కమాటలో చెప్పాలంటే దేశాన్ని ముందుకు నడిపిస్తున్న రాష్ట్రాల్లో టాప్‌లో ఉన్నది తెలంగాణే. ఇప్పుడు తెలంగాణ సాదాసీదా రాష్ట్రం కాదు. ఇదో ఎకనామిక్ పవర్ హౌస్. అన్ని రంగాల్లోనూ దూసుకుపోతోంది. తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న పాలసీలు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాయి. అందుకే తలసరి ఆదాయంలో తెలంగాణ టాప్‌లో ఉంది. అంతేకాదు నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో కూడా మిగతా అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ ప్రజలు టాప్‌లో ఉన్నారు.

### తలసరి ఆదాయం 72 శాతం వృద్ధి

కేంద్ర ఆర్థిక శాఖ, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ తాజాగా పార్లమెంట్‌లో వెల్లడించిన డేటా ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో తలసరి ఆదాయం రూ.3,08,732 ఉండగా కర్ణాటకలో అది రూ.3,01,673, హర్యానాలో రూ.2,96,685 ఉంది. గడిచిన ఆరేళ్లలో తెలంగాణ తలసరి ఆదాయం 72 శాతం పెరిగింది. 2017-18లో రూ.1,79,358 ఉంది. 2014-15తో పోల్చితే తలసరి ఆదాయం 151 శాతం పెరిగింది. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం 2014-15లో రూ.1.72 లక్షలు ఉండగా 2022-23లో అది రూ.3.12 లక్షలకు పెరిగింది. ఈ పెరుగుదల 81 శాతం ఉంది. దీన్ని బట్టీ తెలంగాణ ప్రజలు దేశంలోనే అత్యధికంగా ఆదాయం పొందడమే కాదు దేశానికి కూడా అత్యధిక ఆదాయాన్ని సమకూర్చి పెడుతున్నారు.

### కష్టానికి తగిన ప్రతిఫలం

నిజానికి తెలంగాణ మొన్ననే పుట్టిన రాష్ట్రం. కానీ తెలంగాణ ప్రజలు బాగా కష్టపడుతూ రాష్ట్రాన్ని దూసుకెళ్లేలా చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయంలో కాళేశ్వరంతో సాగునీటి లభ్యత పెరిగింది. రైతు బంధు, పథకాలు సహకరించాయి. ఇక

6లో ▶

## కాగ్ సంచలన రిపోర్ట్



- రోడ్డు నిర్మాణ వ్యయం అంచనా కంటే ఎక్కువ పెరిగిందన్న కాగ్
- కిలోమీటర్ రోడ్డుకు అంచనా కంటే 14 రెట్లు అధికమైందని గుర్తింపు
- రూ.18 కోట్ల నుంచి రూ.250 కోట్లకు పెరిగినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా రహదారుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం భారత్ మాలా పరియోజన ప్రాజెక్టు చేపట్టింది. అయితే భారత్ మాలా పరియోజనలోని ఫేజ్ 1 ప్రాజెక్టు కింద చేపట్టిన ద్వారకా ఎక్స్‌ప్రెస్ నిర్మాణ వ్యయం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముందు ఆమోదించిన దాని కంటే ఏకంగా 14 రెట్లు వ్యయం పెరిగినట్లు తాజాగా వెల్లడైంది. ఒక్కో కిలోమీటర్ రోడ్డు వేసేందుకు మొదట రూ. 18.20 కోట్ల వ్యయానికి ఆమోదం తెలపగా ఖర్చు అయింది మాత్రం కిలోమీటర్‌కు రూ. 250.77 కోట్లు అని ప్రభుత్వ ఆడిటింగ్ సంస్థ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ - కాగ్ తేల్చింది.భారత్ మాలా పరియోజన ఫేజ్-1 ప్రాజెక్టు కింద ఢిల్లీ - గురుగ్రామ్ మధ్య నేషనల్ హైవే-48 పై ద్వారకా ఎక్స్‌ప్రెస్ నిర్మాణానికి 2017 లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ - గురుగ్రామ్ మధ్య రహదారిపై రద్దీ తగ్గించేందుకు 14 లైన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన ప్రాజెక్టుకు ఆర్థిక వ్యవహారాల మంత్రుల కమిటీ ఆమోదం తెలిపింది. అయితే మొదట ఆమోదం తెలిపిన లెక్కల ప్రకారం ఈ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌లో భాగంగా కిలోమీటర్ రోడ్డు వేయడానికి రూ. 18.20 కోట్లు అని అంచనా వేశారు. వాస్తవంగా రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ఒక్కో కిలోమీటర్‌కు రూ.250.77 కోట్లు ఖర్చయినట్లు తెలిసింది. అయితే ఈ లెక్కలను

6లో ▶

## బీజేపీ హవా, చంద్రబాబు ప్రభ

### - ఇన్ని శక్తుల మధ్య అప్పట్లో కేసీఆర్ కొత్త పార్టీ



**కామారెడ్డి (ప్రశ్న న్యూస్)** 2001 నుంచి 2004 వరకూ కేంద్రంలో బీజేపీ హవా, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభ, వందేళ్ల కాంగ్రెస్ పార్టీ వంటి పెద్ద శక్తుల మధ్య కేసీఆర్ ఓ కొత్త పార్టీ పెట్టారని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. ఆయన ఎత్తుకున్న అంశం, మాట్లాడిన తీరు వల్లే యావత్ ప్రజానీకం కేసీఆర్ వెంట నడిచారని అన్నారు. మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సోమవారం (ఆగస్టు 14) కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కేటీఆర్ వెంట మరో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బిబి పాటిల్, అధికారులు పాల్గొన్నారు.కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.45 కోట్లు మంజూరు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో రూ.28 కోట్లతో నిర్మించిన ఆరు లేన్ల రహదారి, స్వాగత తోరణ కమాన్, రోడ్డు మధ్యలో అధునాతన సెంట్రల్ లైటింగ్, మీడియన్, రోడ్డు డివైడర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ

6లో ▶

## విస్సన్నపేట దళితల భూముల్లో వైసీపీ నేతల దోపిడీ

### - కేంద్రానికి ఫిర్యాదు చేస్తానని పవన్ ప్రకటన



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో యువతకు ఉపాది, జాబ్ క్యాలెండర్లు లేవు కానీ వైసీపీ నేతలు మాత్రం పెద్ద అక్రమ వెంచర్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. సోమవారం విసన్నపేట భూములను సందర్శించిన పవన్ ఆపై మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువతకు ఉపాది లేదని జాబ్ క్యాలెండర్ లేదని మండిపడ్డారు. అడ్డగోలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. వోల్టా చట్టం తుంగలోకి తొక్కారన్నారు. ఉత్తరాంధ్ర మీద వైసీపీ ప్రభుత్వానికి ప్రేమ లేదని.. కేవలం ఉత్తరాంధ్ర భూములు మీదే ప్రేమ అంటూ వ్యాఖ్యలు చేశారు. విస్సన్నపేట ఉరిలోకి రావడానికి ఇరుకు రోడ్ ఉందని.. కానీ వీరి రియల్ ఎస్టేట్‌కు మాత్రం పెద్ద రోడ్ వేసుకున్నారని మండిపడ్డారు. "మంత్రి గుడివాడ అమర్నాథ్ కాదు నేను సీఎంనే అడుగుతున్నాను. ఏంటీ ఈ దోపిడీ, దాష్టీకం" అంటూ ప్రశ్నించారు. కొండలను పిండి చేశారని.. ప్రభుత్వ భూములు, రైతులు భూములను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విసన్న పేట భూములు మీద కేంద్ర పర్యావరణ శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు

6లో ▶

## స్వాతంత్ర దినోత్సవ రాష్ట్రపతి సందేశం

- దేశ జీడీపీ ఏటా పెరుగుతోందని వెల్లడి
- మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని స్పష్టీకరణ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత స్వాతంత్ర దినోత్సవం నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సందేశాన్ని అందించారు. భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవం ఈ విషయాన్ని మరోసారి గుర్తు చేస్తుందని తెలిపారు. త్రివర్ణ పతాకాన్ని చూస్తే మన హృదయం ఉప్పొంగుతుందని వివరించారు. "భారతదేశ జీడీపీ ఏటా పెరుగుతోంది. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు అనేక కార్యక్రమాలు రూపొందించడం జరిగింది.

6లో ▶

## కింది స్థాయి నాయకుల్లో పెరుకు పోయిన అసంతృప్తి

### - బీఆర్ఎస్ పార్టీలో గుబులు

- నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలే బాస్ లు
- సిసి రోడ్లు, డ్రైనేజి పనులు ఇతరాత్ర అభివృద్ధి కార్యక్రమాలన్ని ఎంఎల్ఏల కనుసన్నల్లోనే
- మొదటి నుండి జండామోసిన కార్యకర్తలకు నిరాశ నిస్పృహలే
- కింది స్థాయి నాయకుల్లో నెలకొన్న అసంతృప్తిపై కేసీఆర్ దృష్టి
- సిట్టింగ్ లపై నివురుగప్పిన నిప్పులా తీవ్ర వ్యతిరేఖత
- కింది స్థాయి నాయకులను పట్టించుకోని ఎమ్మెల్యేలు
- ఎమ్మెల్యేల పర్యటనలు,జన సమీకరణ భాధ్యతంతా సెడండరీ నాయకత్వానిదే.
- పనులివ్వాలని ప్రశ్నిస్తే వేధింపులు, కేసులతో కక్ష సాధింపులు.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికల వేల ఎత్తులకు పై ఎత్తులతో వైరి పక్షాలను చిత్తు చేస్తు, మరి కొన్ని నెలల్లో రానున్న ఎన్నికల్లో "ఏం చేద్దాం - ఎలా గెలుద్దాం" మనే అంశంపై అన్ని రాజకీయ పక్షాలు తలమునకలై తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ముఖ్యంగా ఆధికార బీఅర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ దీనికనుగుణంగా ప్రణాళికలను రూపొందిస్తు పార్టీ నాయకులతో సమాలోచనలు జరుపుతు విజయమే లక్ష్యంగా పావులు కదుపుతునే కింది స్థాయి శ్రేణులు, నాయకులలో అసంతృప్తిని పోగొట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయితే కిందిస్థాయి నాయకుల్లో గూడు కట్టుకున్న

6లో ▶

## ఇంటర్ లో ఇంటర్నేషనల్ సిలబస్

### - విద్యాశాఖపై సీఎం జగన్ సమీక్ష

- విద్యాశాఖ మంత్రి బొత్స, ఉన్నత విద్యామండలి చైర్మన్ తో సీఎం సమావేశం
- ఇంటర్ లో ఐబీ సిలబస్ పై అధ్యయనం చేయాలన్న సీఎం జగన్
- ప్రపంచస్థాయి విద్యాబోధన లక్ష్యంగా అడుగులు వేయాలని దిశానిర్దేశం
- ఏఐని విస్తృతంగా ఉపయోగించుకోవాలని సూచన



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో విద్యాశాఖ పనితీరుపై సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయన ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ విద్యలో ఐబీ సిలబస్‌పై చర్చించారు. ప్రపంచస్థాయిలో విద్యాబోధనే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు.

6లో ▶



## వాజేడు వెంకటాపురం సమస్యలపై జిల్లా కలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే పొందే వీరయ్య



వాజేడు (ప్రశ్న న్యూస్ )భద్రాచలం శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు వీరయ్య భద్రాచలం నియోజకవర్గం వెంకటాపురం వాజేడు మండలాల సమస్యలపై ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వినతి పత్రాలు సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా గత వర్షాలు వరదలతో తీవ్రంగా ధ్వాన్షమైన ఏదిరా జగన్నాధపురం వయ వెంకటాపురం నిర్మాణం పూర్తి చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రెండు మండలాలకు నూతన అంతర్గత రహదారులు మంజూరి చేయాలని కోరడం జరిగింది. రెండు మండలాలలోని పాఠశాలలో ఉపాధ్యాయ కొరత తీవ్రంగా ఉందని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. రెండు మండలాల్లో ముంపు కి గురవుతున్నటువంటి గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం క్రింద ఇళ్ల స్థలాలు ఇప్పించి గృహలక్ష్మి పథకం అమలు చేయాలని వినతిపత్రం అందించడం జరిగింది.
రెండు మండలాల్లో అర్హులైన చాలామంది గిరిజనులకు పొడుపుల పట్టాలు సర్వే జరిగినప్పటికీ పట్టాలు అందలేదని వీరి అందరికీ న్యాయం జరిగే విధంగా చూడవలసిందిగా కోరడం జరిగింది. చీకుపల్లి గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి శాశ్వత భూమి కేటాయింపులు చేయాలని ప్రతి సంవత్సరం ఉత్సవాల సమయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారికి సహకరించాలని కోరడం జరిగింది. వినతులకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వీటన్నిటిపై వెంటనే చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు తో పిఎసిఎస్ చైర్మన్ చిడం మోహన్ రావు వెంకటాపురం వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ ఎంపీటీసీ రవి, సర్పంచ్ సమ్మక్క, రమేష్, వాజెడు మండలం పూనెం రాంబాబు, డినర్జీన్, మురారి, సాబీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఘట్టమనేని బాబురావుకు సన్మానం




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా ఘట్టమనేని బాబురావు ఇటీవల ఎన్నికయ్యారు. ఈ మేరకు రామచంద్రపురం లోని లక్ష్మీ గార్డెన్స్ లో లయన్ బాబురావుకు సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలతో కలిసి ప్రభుత్వ విప్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్ బాబురావుకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లో వారి విస్తృత సేవలకు గాను ఇంటర్నేషనల్ డైరెక్టర్గా ఆయన నియమించినందుకు తగిన గౌరవం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు నిధులు మంజూరు చేయండి

**-ప్రభుత్వ విప్ ఆరికేపుడి గాంధీ**

**- జలమండలి ఎండి దాన కిషోర్ ను కలిసిన ప్రభుత్వ విప్ గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సోమవారం జలమండలి కార్యాలయంలో ఎండి దాన కిషోర్ ను, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరెకపుడి గాంధీ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని, మిగిలిపోయిన అసంపూర్తి మంచినీటి పైప్లైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. పెరుగుతున్న జనవాసాలకు అనుగుణ బస్తీల్లో,కాలనీలోని ప్రజల దాహార్తిని తీర్చడానికి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎండి దాన కిషోర్ పనులపై సమీక్షించి, శివరాజ్ సమస్యల పరిష్కారానికి రాజన్నత ఇస్తానని దశలవారీగా నిధులు విడుదల చేసేందుకు సహకరిస్తానని,పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్టు గాంధీ పేర్కొన్నారు.

## సాయి సదన్ లో ఐమాక్స్ లైటు ప్రారంభించిన ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సత్యసాయి సేవా సమితి సాయి సదన్లో ఐ మాస్క్ లైట్లను ప్రారంభించిన దర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి. సత్యసాయి భక్తుల కోరిక మేరకు వంటగది నిర్మాణం కొరకు ఐదు లక్షల నిధులు మార్కెట్ డెవలప్మెంట్ నిధుల నుండి మంజూరు ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సాయి సదన్ కన్వీనర్ మల్గరి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హనుమంత్ రెడ్డి ,నల్ల పెద్ద చిన్నయ్య, గిరిని గంగాధర్, కావేటి నరేందర్, పోతరాజు మోతె పెద్ద రాజన్న,పోతరాజు, చిలుక శంకర్, గంగాధర్, లింగం, బాన్సువాడ గంగాధర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం లో భాగస్వాములవ్వాలి

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) 76వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జెండా వందన కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు ,ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కుల పంపిణీ

**- ప్రభుత్వ విప్ గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ప్రభుత్వ విప్ గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురికి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 2లక్షల, 19 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబాలకి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రభుత్వ విప్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గాంధీ పునరుద్ఘాటించారు. చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు, ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ విప్,ఆరెకపూడి గాంధీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి ,ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మారెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, ప్రసాద్ ,కాశీనాథ్ యాదవ్ , రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యాదవ సేవ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉంగరాల మల్లేష్

**నియోజకవర్గ యాదవ కుల సంఘ సభ్యులకు అండగా ఉంటా: ఉంగరాల మల్లేష్**



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర యాదవ సేవ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉంగరాల మల్లేష్ యాదవ్ కు రాష్ట్ర అధ్యక్షులు శక్తి వంశీ యాదవ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు అంబర్ పేట నియోజకవర్గంలో యాదవ సోదరి సోదరులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అంతే విధంగా యాదవ సోదరులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుంటానని అంబర్ పేట నియోజకవర్గ యాదవ సోదరులకు,మరియు రాష్ట్ర కమిటీ నాయకులకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు, రాష్ట్ర అధ్యక్షులు శెట్టి వంశీ మోహన్ యాదవ్, రామారావు యాదవ్ ,దయాకర్ యాదవ్ ,మల్లికార్జున్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,కిరణ్ యాదవ్ ,ప్రసాద్ యాదవ్, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ అందజేసిన మంత్రి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నియోజకవర్గ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపేవారికి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా ను ఏర్పాటు చేయగా..మంచి స్పందన లభిచింది. పెద్ద ఎత్తున యువత ధరఖాస్తు చేసుకున్నారు. కాగా సోమవారం 200 మంది యువకులకు మెదక్ లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు లర్నింగ్ లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, నాయకులు అంజా గౌడ్, జుబేర్, కిష్టయ్యతదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో యువత రాణించాలి

**:బండారి లక్ష్మారెడ్డి**



కాప్రా( ప్రశ్న న్యూస్) అన్ని రంగాల్లో యువత రాణించాలి అని బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ లో ఏర్పాటు చేసిన బి ఎల్ ఆర్ యూత్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యువత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా త్వరలోనే జాబ్ మేళా పెడుతున్నట్లు బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ జెండాను పంపిణీ చేసిన సుభాష్



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) ఇంటింటా జాతీయ జెండా (హర్ ఘర్ తిరంగా) అన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుభాష్ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఫెల్ కాలనీ వాసులందరి కి జాతీయ జెండాని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ తమ ఇళ్లపైన ఎగరేయడానికి పంపిణీ చేసిన జెండాలని తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సుభాష్ మాట్లాడుతూ 76 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అందరు తమ ఇళ్లపైన జాతీయ జెండాని ఎగరవేయాలని కాలనీ వాసులని కోరారు.

## గాంధీ సినిమాను అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉచితంగా వీక్షించేలా ఏర్పాట్లు

**అదనపు కలెక్టరు జి వెంకటేశ్వర్లు**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సోమవారం మెదక్ పట్టణంలోని సిని మాక్స్ , సాయిదత్త, భారతి సినిమా టాకీసులో విద్యార్థినీ విద్యార్థుల కోసం ప్రదర్శిస్తున్న గాంధీ సినిమాను ఆయన విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈరోజు నుండి ఈనెల 24 వ తేదీ వరకు జిల్లాలోని సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని ప్రదర్శిస్తారని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు .ఈరోజు మెదక్ పట్టణంలోని సిద్ధార్థ మోడల్ హై స్కూల్, గీత హై స్కూల్ , జ్యోతిబా పూలే రెసిడెన్సియల్ స్కూల్ ఆవేళ ఘనపూర్ , అర్బన్ రెసిడెన్సియల్ స్కూల్, తెలంగాణ మోడల్ హై స్కూల్, వెస్లీ హై స్కూల్ విద్యార్థులు 1300 వందలమంది విద్యార్థినీ విద్యార్థులు వీక్షించడం జరిగిందని తెలిపారు. ఈనెల 15, 20 తేదీలు ప్రభుత్వ సెలవులలో మినహాయించి ఈనెల 24 వ తేదీ వరకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన ఉంటుందని, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు తమ విద్యార్థులందరూ చిత్రాన్ని వీక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిఇఓ రాధాకిషన్ , జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి , ఎంఈఓ నీలఖంఠం, నోడల్ అధికారి వరప్రసాద్ ,సదన్కుమార్, మధుకర్ , సినిమా టాకీసు మేనేజర్లు కృష్ణ , వెంకటేశ్వర్లు , పాల్గొన్నారు.

## విద్యార్థులకు త్రివర్ణ పతాకాలు అందజేసిన మురళీధర్ యాదవ్




కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఎన్.ఎం.సీ 4వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగయ్యోల మురళీధర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రగతినగర్లోని పలు పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు కాగితపు త్రివర్ణ పతాకాలను అందజేశారు. ప్రగతినగర్ లోని ది మాస్టర్ మైండ్స్, టెడ్డి కిడ్స్, బటర్ఫ్లై పాఠశాలల్లో స్టాఫ్తో పాటు విద్యార్థులకు మురళీధర్ యాదవ్ జాతీయ జెండాలను పంపిణీ చేసి పిల్లలచే స్వాతంత్ర్య దినోత్సవ నినాదాలు చేయించారు.
అనంతరం మురళీధర్యాదవ్ మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనమని, ఎంతో మంది గొప్ప కవులు, కళాకారులు, మేధావులు జన్మించారని, అతి పురాతన చరిత్ర కలిగిందని భారతదేశం అని కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మువ్వన్నెల జెండాలను పంచడం ఎంతో సంతోషంగా ఉందని, విద్యార్థుల్లో మన దేశభక్తి భావాన్ని, మన భారతదేశం యొక్క గొప్పతనాన్ని, సంస్కృతి, సంప్రదాయాలు గురించి మరింత అవగాహన పెంపొందించాలని ఉపాధ్యాయ సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా మురళీధర్ యాదవ్ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదవారికి కార్పోరేట్ వైద్యం

**: పోదేం మధుచంద్ర**



భద్రాచలం (ప్రశ్న న్యూస్ ) భద్రాచలం డాక్టర్ సుబ్బరాజ్ హాస్పిటల్ నందు అనారోగ్యం కారణంగా శాస్త్ర చికిత్స చేయించుకొని చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకులు మణికంఠ ( మనీ ) తండ్రి హాస్పిటల్ కి వెళ్లి ఫార్మసించిన కాంగ్రెస్ యువనేత పొందే మధు చంద్ర ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధు చంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత వైద్యం, ప్రభుత్వ వైద్యశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ డి సి సి సోషల్ మీడియా చైర్మన్ తరుణ్ మిత్ర మణికంఠ సన్నీ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## శతాబ్దాల పోరాటం, త్యాగం, అచంచలమైన సంకల్పం

పంద్రాగస్టు.. భారత దేశం పరాయి పాలననుంచి స్వాతంత్ర్యం పొందిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకునే రోజు.. 1947లో బ్రిటీష్ వలస పాలన నుంచి భారతదేశం విముక్తి పొందిన తర్వాత ప్రతి సంవత్సరం ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ మహత్తర సందర్భం శతాబ్దాల పోరాటం, త్యాగం, అచంచలమైన సంకల్పానికి ముగింపు పలికింది. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయుల అలుపెరగని పోరాటం, ప్రాణత్యాగం ఫలితంగా స్వాతంత్రం సిద్దించిన రోజును మనం పండుగలా జరుపుకుంటున్నాం.దేశం సాధించిన విజయాలను ప్రతిబింబిస్తూ.. నిరంతర ప్రగతి ఆవశ్యకతను నొక్కి తెలియజేస్తారు. స్వాతంత్ర్య దినోత్సవం అనేది గతానికి సంబంధించిన వేడుక మాత్రమే కాదు.. దేశం ఉజ్వల భవిష్యత్తు కోసం ఎదురుచూసే అవకాశం.. ఇది భారత దేశానికి ఆధారమైన భిన్నత్వంలో ఏకత్వం, ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తుంది.స్వాతంత్ర్య దినోత్సవం యొక్క థీమ్ నేషన్ ఫస్ట్.. ఆల్వేస్ ఫస్ట్.. ఈ థీమ్ కష్ట సమయాల్లో కూడా దేశ ప్రయోజనాలకు మొదటి స్థానం ఇవ్వాలనే ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని ప్రభుత్వం తెలిపింది.పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడంతో ఈ రోజు ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత దేశభక్తి గీతాలు పాడటం, సాంస్కృతిక ప్రదర్శనలు జాతీయ భావం నింపుతాయి. ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట నుండి దేశాన్ని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. రోజంతా భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు, కవాతులు జరుగుతాయి. ప్రజలంతా జెండా పండుగలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పిస్తారు. దేశం పట్ల తమకున్న ప్రేమను చాటుకుంటారు. అంతేకాదు.. దేశ ప్రగతి, ముందున్న సవాళ్లను ప్రజలు అంచనా వేసేందుకు ఈ రోజు ఒక సమయంగా ఉపయోగపడుతుంది. రాబోయే తరాలకు బలమైన, సమగ్రమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించాలనే నిబద్ధతను పునరుద్ధరించేందుకు స్వాతంత్ర్య దినోత్సవం ఓ మంచిరోజు. 76వ స్వాతంత్ర్య దినోత్సవం: బ్రిటీష్ పాలన నుంచి దేశం స్వాతంత్ర్యం పొందిన ఒక సంవత్సరం తర్వాత భారతదేశం మొదటి స్వాతంత్ర్య దినోత్సవాన్ని 1948 ఆగస్టు 15న జరుపుకున్న వాస్తవం ఆధారంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవంగా పరిగణించబడుతుంది. ఇది చాలా సాధారణమైన గణన పద్ధతి. భారతదేశం 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్యం లభించిందనే వాస్తవం ఆధారంగా ఈ లెక్కింపు విధానం రూపిందించబడంది. కాబట్టి 2023 అనేది 77వ స్వాతంత్ర్య దినోత్సవం. అయితే ఎక్కువగా 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్నే పరిగణనలోని తీసుకుంటున్నారు. మరో వైపుఆగస్టు 15 వస్తోందనగానే చాలా చోట్ల జాతీయ జెండా రంగుల్లో దుస్తులు అమ్ముతున్నారు. చాలామంది ఇష్టంగా కొనుక్కుని ధరించి దేశభక్తిని చాటుకుంటారు. ఇలా జాతీయ జెండా రంగుల్లో దుస్తులు ధరించడంలో తప్పు లేదు.

అయితే దానికి సంబంధించిన కొన్ని నియమాలు మాత్రం పాటించాలి. దీనికి సంబంధించి 2005లో లోక్‌సభ ఒక బిల్లును ఆమోదించింది. భారతీయ పౌరులు గౌరవప్రదంగా ధరిస్తే వారి దుస్తులలో భాగంగా త్రివర్ణాన్ని ధరించవచ్చును అని పేర్కొంది. అయితే 2005లోని సెక్షన్ 2 (ఇ) ప్రకారం జాతీయ జెండాను ఎవరూ నడుము కింద్రి నుంచే ధరించే దుస్తుల్లో వాడరాదు. జాతీయ జెండాను ఎలాంటి డ్రెస్ మెటీరియల్ పైన ముద్రించకూడదు అని స్పష్టం చేసింది.చట్టం ప్రకారం నడుము క్రింద భాగంలో ఎవరూ త్రివర్ణ పతాకాన్ని ధరించకూడదు. కుషన్లు, రుమాలు మరియు లో దుస్తులు వంటి రోజువారి ఉపయోగంలో వాడరాదు. కోడ్ ను ఉల్లంఘిస్తే కనీసం సంవత్సరకాలం జైలు శిక్ష విధిస్తారు. మూడు రంగుల టీ షర్టు, చీర, దుపట్టా లేదా తలపాగా, చెవి పోగులు, బ్యాంగిల్స్ వంటి ఉపకరణాల్లో రంగులు చేర్చుకోవచ్చు. మరి జాతీయ జెండా రంగుల్లో బట్టలు ధరించేటప్పుడు మరి జాగ్రతలు తీసుకోండి..

### ఎందరో సమరయోధులత్యాగఫలం

# నేటి స్వతంత్ర్య భారతావని

ఏదేశమేగినా ఎందుకాలిడినా... ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా.... పొగడరా నీతల్లి భూమి భారతిని... నిలపరా నీజాతి నిండు గౌరవంను... అన్నాడు కవి రాయప్రోలు... జననీ జన్మభూమిశ్చ... స్వర్గాదపి గరీయసి... అని ఓ సినీ గేయ రచయిత అన్నాడు.ఇలాంటి అనేక రకాల దేశభక్తి గేయాలు మన స్వాతంత్ర్య సమరయోధుల వీరగాధలు చదివినా, విన్నా మనస్సు పులకరించి, పరవశించిపోతుంది. మన దేశ ఔన్నత్యం, సార్వభౌమాధికారం గూర్చి విన్నప్పుడు గుండె బరువెక్కి హృదయం గర్వంతో పొంగిపోతుంది. భారతీయులుగా మనం ఈ భూమి మీద పుట్టినందుకు మొట్ట మొదటిగా తల్లి భూమి భారతికి సదా రుణపడి ఉండి ఏ దేశంలో మనం నివసించినా మన మూలాలను మరువకుండా మన జాతి గౌరవాన్ని కాపాడుటకు ప్రయత్నించాలి. జన్మనిచ్చిన భూమి, జన్మనిచ్చిన తల్లి స్వర్గం కంటే గొప్పవి అని సినీ గేయరచయిత అభిప్రాయానికి మనం మద్దతు తెలపాలి. ఈ రోజు మనం స్వాతంత్ర్య భారతావనిలో 76 వసంతాలు పూర్తి చేసుకుని 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతీ భారతీయుడికి పండుగ దినం... పర్వదినం ఎందుకంటే ఇప్పుడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి 1947 సంవత్సరానికి ముందు లేవు. దేశం అనేక మంది విదేశీయుల దాడులతో సంపద దోచుకోబడింది. ఆర్యులు, మౌర్యులు, మాంగోలీలు, పోర్చుగీసు వారు చివరగా బ్రిటీషు వారు భారతదేశాన్ని పరిపాలించారు. 1757వ సంవత్సరంలో బ్రిటీషు సామ్రాజ్యాన్ని భారతదేశంలో ఏర్పాటు చేసి సుమారు 200 సంవత్సరాలు పాలించారు. వారి పరిపాలనలోకి వెళ్లిన భారత ప్రజలు బానిస బ్రతుకు బతికి వారి యొక్క ధన, మాన ప్రాణాలు త్యాగం చేయవలసిన దుస్థితులు నెలకొన్నాయి. భారతదేశం ఎన్నో సుందర ప్రదేశాలు నదులు, సరస్సులు, పర్వతాలు, ఖనిజాలు సహజవనరులు కలిగిన సుందరమైన సుసంపన్న దేశం. ప్రపంచంలో ఎన్నో దేశాలు ఒకప్పుడు ప్రపంచాన్ని శాసించి తుదకు నామరూపాలు లేకుండా వాటి ఉనికిని పూర్తిగా కోల్పోయాయి. ఉదాహరణకు రోమ్, ఈజిప్టు, పారశీక సామ్రాజ్యాలు. కానీ అతి ప్రాచీన చరిత్ర గల భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలు ఈనాటికీ సజీవంగా ఉన్నాయంటే వాటి యొక్క మూలాలు ఎంత బలంగా ఉన్నాయో మన యొక్క చరిత్ర, సంస్కృతి, పురాణ, ఇతిహాసాలు ఎంత ఉన్నతమైనవో అని మనం అర్థం చేసుకోవాలి. కొందరి అభిప్రాయం ప్రకారం విదేశీ పాలన వచ్చినందువల్లే భారతదేశం అభివృద్ధి చెందింది అనేది వాస్తవానికి విరుద్ధం. జపాన్ స్వపరిపాలనలో ఉంది, సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందిందో మనం చూశాం. ఎందుకంటే 1753వ సంవత్సరంలోనే భారతదేశం ప్రపంచ జీడీపీలో 25శాతం వాటాను కలిగి ఉంది. అంటే మనదేశం ఆర్థికంగా ఎంత పటిష్టంగా ఉందో అర్థం చేసుకోవాలి. పూర్వం సింధూ నాగరికతలోనే మన దేశం పట్టణీకరణను, నీటిపారుదల, డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేయడం, మన దేశంలో 1000 సంవత్సరాల క్రితమే వైద్యశాలలను చోళరాజులు అభవృద్ధి చేయడం, నలంద విశ్వవిద్యాలయాన్ని స్థాపించి దానిని విశ్వవ్యాప్తం చేశారంటేనే పూర్వం నుండి మన దేశం ఎంతగా అభవృద్ధి చెందుతూ వస్తుందో అర్థం చేసుకోవాలి. బ్రిటీషు వారు వ్యాపార నిమిత్తం ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా భారతదేశానికి వచ్చి స్థిరపడి కొన్నేళ్లు ఇక్కడి పరిస్థితులను ఆకలింపు చేసుకుని మన మధ్య ఉన్న ఐకమత్య లోపాన్ని అస్త్రంగా చేసుకుని తుపాకులను, సైన్యాన్ని సమకూర్చుకుని చివరకు 1757లో బ్రిటీషు వారు సామ్రాజ్యాన్ని స్థాపించడం జరిగింది. బ్రిటీషు వారికి వ్యతిరేకంగా 1857లో సిపాయిల తిరుగుబాటు జరిగింది. ఇదే ప్రప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామ యుద్ధం. ఈ యుద్ధంలో మంగళ్‌పాండే, ఝాన్సీ లక్ష్మీభాయి మొదలగువారు పాల్గొని వీరమరణం పొందారు. ఆర్థికంగా, సైనిక పరంగా సంపూర్ణ వనరులను సమకూర్చుకున్న బ్రిటీషు వారు ఆ యుద్ధాన్ని అణిచివేశారు. ఈ యుద్ధంలో వేలాది మంది భారతీయులు అసువులు బాసారు. అనంతర కాలంలో అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు వారి యొక్క ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి స్వాతంత్ర్యం కోసం భరతమాత ఒడిలో వారి ప్రాణాలను సంతోషంగా సమర్పించారు. (తుమ్ ముఝే ఖూన్దో... మై తుమ్‌కో ఆజాదీ దేవూంగా...) మీరు నాకు రక్తతర్పణం చేయండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని ఆజాద్‌హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ చెప్పిన మాటలు లక్షలాది భారతీయుల్లో స్వాతంత్ర్యం కోసం చైతన్య స్ఫూర్తిని రగిలించాయి. గాంధీజీ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సరోజిని నాయుడు, వల్లభాయి పటేల్, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు అనేక ప్రజా స్వాతంత్ర్య ఉద్యమాలకు నాయకత్వం వహించి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి స్వాతంత్ర్యానంతరం కూడా భావి భారతదేశంలో ఆధునిక జీవన విధానంలో దేశ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారు. పైన ఉదహరించినట్లు స్వాతంత్ర్యం ఊరకనే వచ్చింది కాదు, మహానుభావులు వారి రక్తాన్ని, కాలాన్ని, జీవితాలను త్యాగాలు చేస్తే వచ్చిన స్వాతంత్ర్యాన్ని మనం ఈ రోజు స్వేచ్ఛగా అనుభవిస్తున్నాం.ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి వ్యత్యాసం తెలియకుండా యువతీ యువకులు ఉండటం విచారకరం. ఈ నేపథ్యంలో మన మహనీయుల చరిత్రను, దేశ చరిత్రను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించి వారికి నేర్పించాలి. వారిలో దేశభక్తిని పెంపొందించడం వల్ల సమాజంలో నేరప్రవృత్తిని తగ్గించి శాంతిని నెలకొల్పడం ద్వారా ఆరోగ్యకరమైన భారత సమాజాన్ని నిర్మించవచ్చు. భరతమాత సంకెళ్లు విడిపించి భావి తరాలకు స్వేచ్ఛా భారతాన్ని ప్రసాదించిన మన స్వాతంత్ర్య సమరయోధులను స్మరిద్దాం.. వారి అడుగు జాడల్లో నడుద్దాం.. వారి ఆశయ సాధన కోసం దేశ అభివృద్ధిలో మన వంతు కృషి చేద్దాం...



**జై హింద్... జై భారత్....**

**రచనః దాసి నాగరాజు, ఎం.ఏ**
**బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు**

# శేషశయనా.. అనంత పద్మనాభ



శ్రీ మహావిష్ణువు 108 దివ్యదేశాల్లో అత్యంత ముఖ్యమైన క్షేత్రం తిరువనంతపురంలోని శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయం. పాలకడలిలో శేషపాన్పుపై పవళించిన ఆ చిద్విలాసమూర్తి మహారూపాన్ని ఇక్కడ వీక్షించవచ్చు. పద్మాన్ని నాభి యందు కలిగిన వాడు కాబట్టే ఆ పురుషోత్తముడిని పద్మనాభుడిగా పిలుస్తాం. శ్రీఅనంత పద్మనాభస్వామి ఆలయంలో వెలువడిన సంపద యావత్ ప్రపంచదృష్టిని ఆకర్షించింది. లక్షల కోట్లు విలువచేసే సంపదతో స్వామివారు ప్రపంచంలోనే అత్యంత ఐశ్వర్యమూర్తిగా అవతరించారు. అనంతమంటే అంతు లేనిదని అర్థం. అంత సంపదను వందలసంవత్సరాలుగా ఆలయంలో నిక్షిప్తం చేసుకున్న ఆ స్వామి నిజంగా అనంతుడే. లోకంలో సంభవించే విపత్తులను అడ్డుకునేందుకు ఆ పరంధాముడు పలు అవతారాలు ఎత్తి శిష్టరక్షణ, దుష్టశిక్షణ చేశాడు. ఆర్తితో పిలిస్తే భక్తులను ఆదుకుంటారు. అనంతమైన ఆ పరమాత్ముడు స్వయంగా వెలసిన క్షేత్రమే శ్రీఅనంత పద్మనాభక్షేత్రం.ఈ ఆలయ ప్రస్తావన పలు పురాణాల్లో, ఇతిహాసాల్లో ఉంది. బలరాముడు ఆలయాన్ని సందర్శించి పూజలు చేసినట్టు శ్రీమద్ భాగవతం తెలుపుతోంది. స్వామివారి మహత్యాన్ని పేర్కొంటూ 12 మంది ఆళ్వారుల్లో ఒకరైన నమ్మళ్వారు అనేక రచనలు చేశారు. కలియగం ప్రారంభమైన రోజున ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆలయ చరిత్రపై కచ్చితమైన సమాచారం లేదు. వేల సంవత్సరాల నుంచి ఆలయం నిత్యపూజలు అందుకున్నట్టు ఆలయానికి చెందిన రికార్డులు వెల్లడిస్తున్నాయి.

**అనంతశయన మహత్య** అనంతపద్మనాభుడు ఎలా ప్రత్యక్షమయ్యాడు అన్న దానిపై అనంతశయన మహత్య గ్రంథం వివరాలను తెలుపుతోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం దివాకరముని అనే విష్ణు భక్తుడు ఉండేవాడు. నిత్యం విష్ణునామ సంకీర్తనతో ఆయన నిమగ్నమయి ఉండేవాడు. ఒకరోజు భగవానుడు ఆయనకు బాలుని రూపంలో ప్రత్యక్షమయ్యాడు. ముద్దులొలికే ఆ పిల్లవాడిని చూసిన దివాకరుడు తన నివాసంలో ఉండాలని కోరాడు. అయితే ఆ పిల్లవాడు సాక్షాత్తు పరమాత్ముడే అన్న అంశాన్ని ముని గుర్తించలేకపోయారు. దీనిపై స్పందించిన చిన్నారి తాను చేసే పనులకు ఎలాంటి అడ్డుచెప్పకూడదని ఒకవేళ చెబితే వెళ్లిపోతానని నిబంధన పెడుతాడు. కొన్నిరోజులకు పిల్లవాడు చేసే అల్లరి ఎక్కువయింది. ఒకనాడు ముని తపోదీక్షలో ఉండగా సాలగ్రామాలను తీసుకువచ్చిన స్వామి అతని నోటిలో వేస్తాడు. దీంతో మునికి తపోభంగమైంది. పిల్లవాడిపై పట్టరాని కోపం ప్రదర్శిస్తాడు. పిల్లవాడు వెంటనే అదృశ్యమవుతూ తనను తిరిగి చూడాలంటే అనంతన్‌కాడు దగ్గరకు రమ్మని చెబుతాడు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే తన నివాసంలో బాలుడిగా వున్న అంశాన్ని దివాకరముని గుర్తిస్తాడు. వెంటనే స్వామిని అన్వేషిస్తూ సముద్రతీరప్రాంతానికి చేరుకుంటాడు. అక్కడ వున్న భారీ వృక్షం నేలపై పడి శ్రీమహావిష్ణువుగా రూపాంతరం చెందింది. స్వామివారు భారీ రూపంగా దర్శనమిచ్చారు. అనంతుని దర్శనంతో అమితానందం చెందిన దివాకరముని అంతటి పెద్ద రూపాన్ని వీక్షించలేనని ప్రార్థించడంతో యోగదండం కంటే మూడింతలు పెద్దగా మారిపోయారు. స్వామిని కనులారా వీక్షించిన ముని స్వామికి ఒక టెంకాయలో మామిడికాయను వుంచి ప్రసాదంగా ఇస్తారు. ఇప్పటికీ ఈ పూజా విధానం ఆలయంలో కొనసాగుతుండటం విశేషం. ఈ క్షేత్రానికి సంబంధించి మరో కథ కూడా ప్రాచుర్యంలో వుంది. నంబూద్రి సన్యాసి వివమంగళ స్వామియార్ అనే విష్ణుభక్తుడికి కూడా అనంతుడు ఇలానే దర్శనమిచ్చినట్టు తెలుస్తోంది.

**రాజులైనప్పటికీ స్వామికి దాసులే** తిరువనంతపురం ట్రావెన్‌కోర్ రాజులు ఏలుబడిలో ఉండేది. తిరువనంతపురం పేరు కూడా అనంత పద్మనాభుడి మీదుగా రావడం విశేషం. ట్రావెన్‌కోర్ రాజులు స్వామివారికి భక్తులు. తమను తాము ఏనాడు పాలకులుగా వారు ప్రకటించలేదు. పద్మనాభుడికి దాసుడిగా ప్రకటించుకొని అనంతునిపై వున్న అచంచలమైన భక్తిని చాటుకున్నారు. తొలినాళ్లలో ఆలయాన్ని విస్తరించేందుకు రాజా మార్తాండవర్మ ఇతోధికంగా కృషి చేశారు. ఆయన హయాంలోనే మూరజపం, భద్రదీపం అనే పూజా కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. అనంతరం వారి వంశంలో వచ్చిన పాలకులు కూడా స్వామివారి దాసులుగా ఉండి అనంతమైన సంపదను పరిరక్షించారు.

**మూలవిరాట్టును మూడు ద్వారాల్లో నుంచి దర్శించాలి :** స్వామివారి మూలవిరాట్టును ఒక ద్వారం నుంచి మనం వీక్షించలేం. పెద్ద విగ్రహం కావడంతో తలను, చేతిని, పాదాలను వేర్వేరు ద్వారాల నుంచి వీక్షించాలి. రాజా మార్తాండవర్మ పాలనా సమయంలో వేల సాలగ్రామాలతో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ రోజుల్లో 4వేల శిల్పకారులు, 6వేలమంది కార్మికులు, నూరు ఏనుగులు ఆరునెలల పాటు శ్రమించి ఆలయంలోని పలు కళాకృతులను ఏర్పాటుచేసినట్టు తెలుస్తోంది.

**అనంతమైన సంపదకు రక్షకులు** కొంతకాలం క్రితం ఆలయంలోని నేలమాళిగల్లో లభించిన అనంతమైన సంపదకు ట్రావెన్‌కోర్ పాలకులు సంరక్షకులుగా వుంటున్నారు. వెల కట్టలేని నిధుల రాశిని స్వామివారికి అర్పించి తరతరాలుగా వాటిని సంరక్షిస్తున్నారు. ఇప్పటికీ ఒక గదిని ఇంకా తెరవలేదు. నాగబంధనం వేసివుండటంతో తెరవడం సాధ్యం కాదని పండితులు పేర్కొంటున్నారు. ఈ గదిలో ఎంత సంపద వుంటుందో ఆ అనంతునికే తెలిసిన రహస్యం.

**ఆలయ ప్రాంగణం :** అనంతుని ఆలయప్రాంగణంలో అనేక మందిరాలు ఉన్నాయి. మహాశివునికి ఒక మందిరం వుండటం శివ, కేశవ బంధాన్ని చెబుతుంది. గణపతి మందిరం, యోగ నరసింహస్వామి గుడి, ఆంజనేయస్వామి ఆలయం, ఒట్టకల్ మండపం, అభిశ్రావణమండపం, కులశేఖర మండపం, శ్రీ బలిప్పుర ప్రదక్షిణ మార్గం, తిరువంబడి కృష్ణస్వామి మందిరం.. తదితర వాటిని వీక్షించవచ్చు. ఆలయంలోని కుద్యకళ ఆకట్టుకుంటుంది.

**ఎలా చేరుకోవాలి**

కేరళ రాజధాని తిరువనంతపురం. ఈ నగరానికి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రవాణాసౌకర్యాలున్నాయి. తిరువనంతపురం రైల్వేస్టేషన్‌లో దిగి ఆలయాన్ని చేరుకోవచ్చు. తిరునంతపురం విమానాశ్రయంలో దిగి ప్రైవేటు వాహనాల ద్వారా ఆలయం సందర్శించుకునే సౌకర్యముంది.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవం

**- అమ్మవారి ఆశీర్వాదం వల్ల అందరూ సుఖ సంతోషాలతో**

**- ఉండాలి: మాజీ మంత్రి కృష్ణ యాదవ్**



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంబర్ పేట్ లోని సిపిఎల్ రోడ్ తిరుమల నగర్ లోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా మాజీ మంత్రి కృష్ణ యాదవ్ ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా యజ్ఞము అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని అమ్మవారి ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని తెలంగాణ రాష్ట్రం లో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ఇంటికి చేరుతున్నాయని దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కెసిఆర్ ప్రవేశపెడుతున్నాడని అమ్మవారి ఆశీర్వాదం వల్ల అంతా శుభం జరగాలని అమ్మవారిని వేడుకున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు రామ్ చందర్ ముదిరాజ్,నరసింహ, దడిగ జగన్, మజార్ భాయ్, దేవాలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫలక్ నామ గురుకుల పాఠశాల లో ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం ను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ చైర్మన్ గా చెరుకుపల్లి లక్ష్మణ్, అధ్యక్షులు జోగు మహేష్, ఉపాధ్యక్షులు గా బోడగల్ల శంకర్ రావు, జె.అశ్విని, ఆర్.రాములు, ప్రధాన కార్యదర్శి గా ఎన్. జంగయ్య, సహాయ కార్యదర్శి లుగా జె.అనిత, డి. బాబు, బి.శ్వేత, కోశాధికారి లుగా దేశపాక మహేందర్, సి.స్వామి,ప్రింట్ మీడియా పి. రాజలింగం,యం. మధు,సలహాదారు లుగా యం. మల్లేష్,దశరథ,కో.ఆర్డినేటర్ యం. వెంకటేష్, లీగల్ సలహదారులుగా జి.రవీందర్,సి హెచ్. కొమురయ్య కమిటీ సభ్యులు ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయంతి, సుమతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపైన, ప్రతి కార్యాలయంపై జాతీయ జెండా ఎగరాలి

**- గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్ ప్రజలకు, అధికారులకుపిలుపు**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపైన కార్యాలయంపైన జాతీయ జెండాలను ఆవిష్కరించాలని గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్ గూడూరు నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు పిలుపునిచ్చారు. భారతదేశం స్వ పాలన ,సార్వభౌమాధికారం, ప్రజా స్వామ్యం కొత్త శకానికి ప్రతీక అని అభివర్ణించారు. ఆగష్టు 15వ తేదీ మంగళవారం జరు గనున్న స్వాతంత్ర్యదినోత్సవం వేడుకల్లో భాగంగా ప్రతీ ఇంటా, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జండా ఎగురవేసి భారతావనికి నాందిపలకాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. భారతమాత దాస్యశృంఖలాలు తొలగి భారతావనికి స్వాతంత్ర్యం సిద్దించిన రోజు ప్రతీఇంట జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని పెంపొందించాలన్నారు.

## ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలి

**- గడ్డం సాయికిరణ్**




ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రేసింగ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో 76 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, విశాల్ వద్ద ఆటో స్టాండ్ వద్ద జాతీయ పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ 76వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ జాతీయ పతాకాన్ని ఇంటి పైన కార్యాలయాల పైన జాతీయ జెండాను ఎగర వెయ్యాలని తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు చేరుతున్నాయని ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీ పాలలను పొగుడుతున్నారని అమెరికా, రష్యా లాంటి అగ్ర రాజ్యాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని చూసి గర్వపడుతున్నారని నేటి యువత నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ వై ఎఫ్ సభ్యులు ఆవుల సుధాకర్, సుదర్శన్ రెడ్డి, అనిల్ గౌడ్, పీసర శంకర్, దారం వెంకటేష్ గుప్త, ఉపేందర్,గడ్డం వెంకట్ సాయి, రఘు రెడ్డి, కటుకూరి రాంబాబు, ఇమ్రాన్, నవీన్ రెడ్డి, సాయి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ లాప్ పాఠశాలలో అలరించిన స్వాతంత్ర

# సమరయోధుల వేషాధారణ

**తుర్కయాంజాల్ (ప్రశ్న న్యూస్)** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా నేడు జాతీయ జండాను ఎగరవేసి ఎంతో వైభవంగా ప్రత్యేక కార్యక్రమాలతో నాటి పోరాట గాథలు, త్యాగధనుల బలిదానాలను స్మరించుకుంటు, స్వాతంత్రోధ్యమ చరిత్రను నేటి తరానికి తెలిసేలా వేడుకలు జరుపుకోవడం, త్రివర్ణ వస్త్రాలు ధరించడం సభలు.సమావేశాలతో దేశమంతా దేశభక్తి భావాల ఉత్సాహంతో మునిగిపోతుంది. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు ప్రసంగాలు ఇవ్వడం, నృత్య ప్రదర్శనలు చేయడం, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో డ్రెస్సులు ధరించి పోటీల్లో పాల్గొని ప్రత్యేక ఈవెంట్‌లను నిర్వహించుకుంటారు. ఈ నేపద్యంలోనే తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిలోని లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ అద్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన





ఫ్యాన్సీ డ్రెస్ లో స్వాతంత్ర్య సమరయోదుల వేషాధారణలో పలువురు విద్యార్థులు పాల్గొని వారి గొప్పతనాన్ని వివరించడం కన్నుల పండగగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎల్.కే.జి విద్యార్థిని ఆయుషీ, ఝాన్సీ లక్ష్మీబాయ్ వేషాధారణలో అలరించిన విధానాం చూపరులను ఆకట్టుకుంది.

# సేవే లక్ష్యంగా బాధ్యతలు నిర్వహించిన ఆర్టీవో కిరణ్ కుమార్

**- పేదల పాలిట ఆపద్బాంధవుడు ఆర్డీఓ**

**- సమస్యకు తక్షణ పరిష్కారం చేస్తున్న ఆర్డిఓ**

**- ప్రతిభకు సేవా పురస్కారం అందుకుంటున్న ఆర్డీవో కిరణ్ కుమార్**

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** గూడూరు బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే డివిజన్లోని అన్ని మండలాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి సమస్యలను గుర్తించి పరిష్కరించి ప్రజలకు ఆపద్బాంధవుడుగా గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ నిలిచారు అనడంలో ఏమాత్రం సందేహం లేదు. 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గూడూరు డివిజను నందు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆర్డిఓ కిరణ్ కుమార్ అనతి కాలంలోనే డివిజనలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించి ప్రగతి సాధించినందులకు ఉప ముఖ్య మంత్రి నారాయణస్వామి చేతుల మీదుగా జిల్లా అవార్డు అందుకుంటున్నారు. ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రత్యేకంగా గ్రీవెన్స్ లను నిర్వహించడం, అర్జీదారులకు ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా రాయించడం అర్జీ దారుడు తెచ్చిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపడంలో ఇంతవరకూ ఏ ఆర్డీఓ చేయని విధంగా చేసి ఆర్డీఓ కిరణ్ కుమార్ ప్రజలకు ఆపద్బాందవుడు గా నిలిచారు. అంతే కాకుండా ప్రతి రైతు సమస్యలను తెలుసుకుని వెంటనే సంబంధిత శాఖల అధికారులు ద్వారా వెంటనే శాశ్వత పరిష్కారం చూపడం,
సాగర్ మాల నేషనల్ హైవే కొరకు సేకరణ చేసిన భూములకు నష్టపరిహారం చెల్లిపులు పెండింగ్ లేకుండా చేయడం,నడికుడి శ్రీకాళహస్తి బి.జి. రైల్వే లైను కొరకు సేకరణ చేసిన భూములకు నష్టపరిహారం, ప్రభుత్వ భూములు, అన్యాక్రాంత ప్రతిపాదనలు సకాలంలో పూర్తి చేయడం లాంటి పనులను సకాలంలో చేసి ఉన్నతాధికారుల మెప్పును పొందారు. రాష్ట్ర సోషల్ వెల్ ఫెర్ మంత్రి మేరుగ నాగార్జున చిల్లకూరు లోని గురుకుల పాఠశాలను సందర్శించిన తర్వాత జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు పాఠశాలలోని మౌలిక వసతులును వెంటనే పరిష్కరించడం,సాధారణ ఎన్నికలు స్పెషల్ సమ్మరి రివిజను నందు, జిల్లాలో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గము నందు డోర్ టు డోర్ సర్వే చేయించి అత్యుత్తమ ప్రగతి సాధించినందులకు,రీ సర్వే స్టోన్ ప్లాంటేషన్, పి.ఓ.యల్.ఆర్. నందు జిల్లాలో గూడూరు డివిజన్ ముందంజలో ఉంచినందులకు ఆయన సేవలను రాష్ట్ర,జిల్లా అధికారులు గుర్తించారు. గూడూరు డివిజను నందు అన్ని శాఖల అధికారులను సమన్వయం



చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను అమలుచేయుటలో ప్రతి శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ కోట మండలంలో ఆర్ అండ్ బి రోడ్లు నిర్మాణం చేయడములో, జగనన్న లే అవుట్ లను అభివృద్ధి చేయడంలోనూ, విద్యా శాఖకు సంబంధించి నాడు నేడు క్రింద మౌలిక సదుపాయములు కల్పించడంలోను, ప్రగతి సాధించినందులకు అవార్డు ప్రధానం చేయనున్నారు.

## సైబర్ నేరం పై తక్షణమే ఫిర్యాదు చేయడంతో రూ.2,54,000 రికవరీ

**- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అనుమానాస్పదం గా వచ్చే లింక్స్ ను క్లిక్ చేయవద్దని, ,సైబర్ మోసానికి గురి అయితే 1930 లేదా డయల్ 100 కి తక్షణమే ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు..మెగా కంపెనీలో సూపర్వైజర్ గా పని చేస్తున్న వినోద్ కుమార్ కి తన బ్యాంక్ అకౌంటులో మినిమమ్ బ్యాలెన్స్ మెయింటైన్ చేయనందున క్లోజ్ చేస్తున్నామని మెసేజ్ రావడం వల్ల గూగుల్ లో బ్యాంక్ కస్టమర్ కేర్ నెంబర్ గురించి తెలుసుకొని ఆ నెంబర్ ఫోన్ చేయడం ద్వారా ఆ యొక్క నెంబర్ నుండి మాట్లాడిన సైబర్ నేరగాడు వినోద్ కి గూగుల్ ప్లే స్టోర్ నునీడి క్విక్ సపోర్ట్ అనే అప్లికేషన్ డౌన్లోడ్ చేయవలసిందిగా తెలిపాడు. వెంటనే ఆ యాప్ డౌన్లోడ్ చేసిన వినోద్ ఇదే మొబైల్ నెంబర్ తన యొక్క ఇంకో బ్యాంక్ అకౌంట్ కి లింక్ ఉండటం వల్ల ఆ యొక్క అకౌంట్ లో ఉన్న 4,70,000 రూపాయలను సైబర్ నేరగాడు క్యూబిక్ యాప్ ను ఉపయోగించి విత్ డ్రా చేసుకొన్నాడు.. వెంటనే మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే 1930కి కాల్ చేసి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ సంప్రదించగా కేసు నమోదు చేసి ఆ యొక్క కేసును సైబర్ టీంకు అప్పగించగా వారు కేసును ఛాలెంజింగ్ గా తీసుకొని రూపాయలు 2,54,000 రికవరీ చేసి సోమవారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బాధితునికి అమౌంట్ రికవరీ కాపీని అందజేశారు.. పై సైబర్ నేరం చెదనలో కీలక పాత్ర వహించి బాధితుడికి డబ్బులను రికవరీ చేయడం లో కీలక పాత్ర పోషించిన ఐటీ సెల్ ఎస్.ఐ దినేష్ , ఐటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సైబర్ నేరగాళ్ళ వలలో పడి ఎవరైనా నగదును నష్టపోతే వెంటనే సైబర్ హెల్ప్లైన్ నంబర్ 1930 లేదా డయల్ 100 కు చేయవచ్చని లేదా(లిలిలి.ఇఎవితీఇతీతిఎవ.ఐనీల.తిని) వెబ్ సైట్ ద్వారా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చని తక్షణ ఫిర్యాదుతో పోగొట్టుకున్న నగదును తిరిగి పొందడానికి అవకాశం ఉంటుంది అన్నారు.ఫిర్యాదు అందిన తరువాత సంబంధిత పోలీసు అధికారులు త్వరితగతిన పరిశీలించి, ధృవీకరించి అట్టి విషయాన్ని బ్యాంకులకు మరియు ఏ వాలెట్ ద్వారా నగదును కోల్పోయారో ఆ యాజమాన్యానికి పంపి కోల్పోయిన నగదును నేరగాళ్లకు చెందకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్ధాం

**తిరుపతి** 77వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు ఈ నెల 15 వ తేదీ జరుగుచున్న సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ డికే బాలాజీ సంబంధిత అధికారులతో కలిసి ముందస్తు ఏర్పాట్ల సన్నద్ధతపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ 8 శకటాలు, వివిధ శాఖలకు చెందిన 13 స్టాళ్ళ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ఉట్టి పడేలా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, జనరేటర్ ఏర్పాటు ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ వారిని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిఆర్ డిఎ, మెప్మా ద్వారా జీవనోపాదులు మరియు బ్యాంకు లింకేజి కింద రూ. 490.92 లక్షల మెగా చెక్కు ను లబ్ధిదారులకు అందచేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ, కనక నరస రెడ్డి, డిఎంహెచ్ ఓ శ్రీహరి, పిడి లు డిఆర్డిఏ జ్యోతి, రాధమ్మ, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, అర్బన్ తాశిల్దార్ వెంకట రమణ, ఎపిడి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక రుణ ప్రణాళిక 2023-24 లక్ష్యాల మేరకు బ్యాంకర్లు అన్ని సెక్టార్లలో రుణాలు మంజూరు, గ్రౌండింగ్ సకాలంలో చేయాలి

**తిరుపతి** రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలకు ప్రభుత్వ, ప్రవేటు బ్యాంకర్లు సహకరించాలని, బ్యాంకింగ్ సేవలలో సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ డి కే బాలాజీ అన్నారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో జిల్లా సలహా కమిటీ (డిసిసి), జిల్లాస్థాయి సమీక్షా కమిటీ(డి ఎల్ ఆర్ సి ) సమావేశాలు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బ్యాంకుల వారు అర్హులైన ప్రజలకు సకాలంలో లోన్లు అందిస్తేనే మన జిల్లా ముందంజలో ఉంటుందని, కానీ ఇది కొన్ని బ్యాంకుల వల్లనే పురోగతి ఉంటోందని, అలా కాకుండా అన్ని ప్రాంతాలలో బ్యాంకర్లు సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాల రుణాల మంజూరు, గ్రౌండింగ్ పై దృష్టి పెట్టగలిగితే నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి సహకరించిన వారమవుతాము అని అన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎంఎస్ఎంఈ రుణాలు మంజూరు ద్వారా పరిశ్రమల ఏర్పాటుతో పాటు పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించిన వారమవుతామని అన్నారు. ఎల్డిఎం సుభాష్ వివరిస్తూ జూన్ చివరి నాటికి వ్యవసాయ రుణాల్లో 119, అగ్రి టర్మ్ లోన్ 195 శాతం, అగ్రిన్ఫ్రా కింద 219 శాతం, ఎం.ఎస్.ఎం.ఇ. లో 213 శాతంగా వుందని వీటిలో పురోగతి వున్నా , విద్యా రుణాలు 27 శాతం మాత్రమే వుందని తెలుపగా ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలకు, విద్య సంబంధిత రుణాలు, ఎమ్మెస్ ఎంఈ రుణాలు, వ్యవసాయ అనుబంధ రుణాలు, పశు సంవర్ధక శాఖా, మత్స్య శాఖ, గ్రామీణ, పట్టణ ఎస్ హెచ్ జి రుణాలు, జగనన్న తోడు ఫేజ్7 తదితర రుణాల మంజూరు, గ్రౌండింగ్ వార్షిక ప్రణాళిక 2023-24 మేరకు లక్ష్యాల సాధన దిశగా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వంద శాతం సాధించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్న గృహనిర్మాణాల లబ్దిదారులకు సంఘాల సభ్యులకు రూ.35 వేలు మంజూరు చేశారని, సంఘాల్లో లేని సభ్యులకు కూడా రుణ మంజూరుకు సహకరించాలని సూచించారు. ఆర్బీఐ ఎల్డిఓ పి.ఎం.పూర్ణిమ వివరిస్తూ జిల్లాలోని బ్యాంకింగ్ లిటరసీ కార్యక్రమాలు బ్యాంకర్లు క్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేయాలని, దీని ద్వారా సైబర్ క్రైం నివారించి బ్యాంక్ అకౌంట్లు కు భద్రత వుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిప్యూటీ ఆర్ హెచ్ శ్రీనివాస దాస్యాం, డిడిఎం నాబార్డ్ సి. సునీల్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జయకుమార్ , ఇండియన్ బ్యాంక్ డిజెడ్ఎం రాజేష్ , ప్రభుత్వ ప్రైవేటు బ్యాంక్ ల ప్రతినిధులు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పవన్ వ్యాఖ్యలు సరికావు

**విశాఖపట్నం** పవన్ కల్యాణ్ వాలంటర్లు ను దండుపాళ్యం బ్యాచ్ ఆనడం సరికాదని ఎమ్మెల్యే అదీప్ రాజ్ అన్నారు.ఇటీవల పవన్ కల్యాణ్ వాక్యాలు ను అదీప్ రాజ్ తీవ్రంగా ఖండించారు.పవన్ కల్యాణ్ స్పీచ్ లో జగన్ మోహన్ రెడ్డినీ తిట్టడం తప్ప ఇంకేం మాట్లాడరని,వరలక్ష్మి ని హత్య కి 8 రోజులు ముందే వాలంటరీని తొలగించడం జరిగిందని స్పష్టం చేశారు.ఇదే ఘటన అరుకు లో జరిగితే పవన్ కళ్యాణ్ ఎందుకు పరామర్శించలేదని,జేనసేనపై చాలా అభియోగాలు ఉన్నాయని అన్నారు.గీతం యూనివర్సిటీ రామోజీ ఫిలిం సిటీలో టిడిపి నాయకులు కబ్జా చేయలేదా అని నిలదీశారు.

## హెల్తీ బేబిషోలో పాల్గోన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్ :** పసి పిల్లలకు ఆరోగ్యంగా ఉండాలని పౌష్టిక ఆహారాన్ని అందించాలనే ముఖ్య ఉద్దేశంతో హెల్తీ బేబీ షో నిర్వహిస్తున్నట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు..అటల్ బిహారీ వాజ్పేయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేగంపేట్ లో హెల్తీ బేబీ షో నిర్వహించారు.. దాదాపు 400 మంది మాతృమూర్తులకు పసిపిల్లల పౌష్టిక ఆహార కిట్లను అందజేశారు..ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు..పసిపిల్లలకు వైద్యుల పర్యవేక్షణలో మందులు.. మంచి ఆహారం తో పాటు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. పసిపిల్లలు ఆరోగ్యంగా పెరిగేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఆడ పిల్లల పట్ల వివక్షను నిర్లక్ష్యాన్ని విడనాడాలని అన్నారు.. ప్రస్తుతం అమ్మాయిలే అన్ని రంగాలలో గొప్పగా ముందుకు దూసుకెళ్తున్నారనిలింగ భేదాలు లేకుండా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.. బేటి బచావో బేటి పడావో వంటి కార్యక్రమాలను తీసుకొని అమ్మాయిలకు ప్రధాని మోడీ పెద్దపీట వేశారని అన్నారు.

## గోదావరి ఎక్స్ప్రెస్ రైల్లో ఎలుక కలకలం



**హైదరాబాద్** హైదరాబాద్ నుంచి వైజాగ్ వస్తున్న గోదావరి ఎక్స్ప్రెస్ లో ఎలుక కలకలం రేపింది. రైలు థర్డ్ ఏసీ కోచ్ క్యాబిన్ కంట్రోల్ పానెల్ లోకి ఎలుక దూరడంతో పొగలు వచ్చాయి. సుమారు 20 నిమిషాల పాటు రైల్వే సిబ్బంది, ప్రయాణికుల్లో టెన్షన్ నెలకొంది. ఆదివారం రాత్రి 10.15 గంటల సమయంలో ఖమ్మం విజయవాడ మధ్యలో బోనకల్ స్టేషన్ దగ్గర ఈ ఘటన జరిగింది. దాంతో ఒక్క సారిగా రైలు నిలిపేశారు. సుమారు 20 నిమిషాల పాటు రైల్వే సిబ్బంది, ప్రయాణికుల్లో టెన్షన్ నెలకొంది. సిబ్బంది ఎలుకను బయటకు తీసిన తర్వాత రైలు తిరిగి బయలుదేరింది. పొగలు రావడంతో ప్రయాణికులు భయపడి బయటకు వెళ్లేందుకు ఎగబడ్డారు.

## వైకాపా ప్రభుత్వం రైతు వ్యతిరేకం

**నాయుడుపేట** నాయుడుపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి టిడిపి రైతు సదస్సు లో నియోజకవర్గం ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం, జిల్లా రైతు అధ్యక్షులు గోపినాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ టిడిపి హయాంలో రైతుల అభ్యున్నతి కోసం నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని అన్నారు. రైతులను రుణ విముక్తులను చేయాలని తపనపడి రాష్ట్రం 16 వేల కోట్ల లోటు బడ్జెట్లో ఉన్న రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క రైతుకు లక్ష యాభై వేల రూపాయలు రుణమాఫీ చేశారన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని విమర్శించారు. రైతులకు అందించాల్సిన ఎరువులు విత్తనాలను అందించడంలోనూ వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులకు ద్రోహం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల రాజేంద్ర ,విజయల్ నాయుడు,శ్రీనివాస్ నాయుడు, సంచి కృష్ణ, సుధీర్ రెడ్డి, మాధవ్ నాయుడు, సెలవం, పళ్ళని, ప్రభాకర్ నాయుడు, ఖలీల్, నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సన్నద్ధం

**అమరావతి** రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్రప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మంగళవారం జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. అనంతరం సాయుధ దళాల నుండి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తారు. ప్రదర్శన కోసం వివిధ శాఖలకు చెందిన శకటాలను కూడా స్టేడియంలో సిద్ధం చేశారు. ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్న దృష్ట్యా ఆహ్వానితులు, పాస్లు ఉన్నవారు ఉదయం 8 గంటలకల్లా సభా ప్రాంగణంలో కేటాయించిన సీట్లలో కూర్చోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రం ఐదున్నర గంటలకు రాజ్భవన్లో గవర్నర్ ఇచ్చే తేనీటి విందు (ఎట్ హోమ్) కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు

## బీసీ బిడ్డనైన నేను బి ఆర్ ఎస్ పార్టీలో ఇముడ లేను

**- ఏఎంసీ డైరెక్టర్ అనవేన వేణు...**




**కమాన్ పూర్** బీసీ బిడ్డనైన నేను బిఆర్ఎస్ పార్టీలో ఇముడా లేనని పార్టీలో ఉండలేనని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంచికలపేట గ్రామానికి చెందిన అనావేన వేణు స్పష్టం చేశారు. సోమవారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బిఆర్ స్ పార్టీవారు తమ ఇంటిపై దాడి చేసి కొట్టిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు కు స్థానిక బిఆర్ స్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి విన్నవించిన ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. పుట్ట మధు బీసీలు బీసీలు అంటూనే బీసీల పైన దాడి చేసిన పట్టించుకోకపోవడంతో మనస్థాపానికి గురై బి ఆర్ ఎస్ మరియు ఏఎంసి డైరెక్టర్ కు రాజీనామా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తమ రాజీనామా లేఖను పార్టీ అధిష్టానానికి మరియు ఏఎంసీ డైరెక్టర్ పదవి రాజీనామాను వ్యవసాయ మార్కెట్ అధికారులకు పంపించడం జరుగుతుందని అన్నారు. తమకు విలువ ఇవ్వని పార్టీలో ఇక ఉండలేనని పేర్కొన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరతానాన్ని అన్నారు. ఆయనతోపాటు అనవేన మల్లేష్ గడ్డం నాగేష్ సైతం బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు..

**మంచిర్యాల** దండేపల్లి మండలం కర్ణపేటలోని రైతు వేదికలో గిరిజన గ్రామాల ప్రజలకు రామగుండం కమిషనర్ పరిధిలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు..ఈ మెడికల్ క్యాంపు లో మండలం లోని చుట్టూ ప్రక్కన గల 31 గిరిజన గ్రామాల కు చెందిన ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేసారు. అదేవిధంగా గిరిజన గ్రామాలలోని ప్రజలకు మంచిర్యాల రవాణా శాఖ అధికారుల ఆధ్వర్యంలో లైసెన్స్ జారీ చెయ్యడానికి స్టాల్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. లైసెన్స్ పొందడానికి పలు సూచనలు చేశారు. బ్యాంక్ అధికారులచే అకౌంట్ ఓపెన్ చెయ్యడానికి స్టాల్ ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ గురించి అవగాహనా కల్పించారు. ఈ క్యాంపు లో పాల్గొన్న రామగుండం సీపీ రామరాజేశ్వరి మాట్లాడుతు గిరిజన గ్రామాల్లోని ప్రజలు ఆర్టీఏ అధికారులు ఏర్పాటు చేసిన ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లైసెన్స్ పొందాలని కోరారు. గిరిజనలు దూర ప్రాంతాల్లో ఉన్న హాస్పిటల్స్ కు వెళ్లి పరీక్షలు చేసుకోలేరు కాబట్టి ఇక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ ఉన్న ప్రతి గిరిజన కుటుంబానికి దుప్పట్లు పంపిని చేసి,గిరిజనుల కు 350 మంది కి లర్నింగ్ లైసెన్స్ అందజేశారు...ఈ కార్యక్రమం లో డీసీపీ సుదీర్,ఏసీపీ తిరుపతిరెడ్డి గ్రామ సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.

## 76వ స్వాతంత్ర వేడుకలకు సిద్ధమవుతున్న బద్వేలు



**బద్వేలు** 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు బద్వేలు సిద్ధమైంది ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్ల కార్యాలయం మున్సిపల్ కార్యాలయం ఆర్ టి సి డి ఎం కార్యాలయం డిపో ఆర్ అండ్ బి కార్యాలయం నీటిపారుదల శాఖ కార్యాలయం తెలుగంగ ప్రాజెక్ట్ కార్యాలయం అగ్నిమాపక కార్యాలయం ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలుప్రవేట్ కళాశాలలు మువ్వన్నెల జెండా ఎగురవేతకు సిద్ధమవుతున్నాయి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా తెలిపేందుకు ఆయా శాఖల అధికారులు సిబ్బంది సిద్ధమయ్యారు గతంలో ఎప్పుడు జరగని రీతిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిపేందుకు అధికారులు సిద్ధమయ్యారు ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిని రంగు రంగులతో ముస్తాబు చేస్తున్నారు పోలీస్ స్టేషన్ కార్యాలయాల వద్ద మొక్కలు ఉంచుతున్నారు ఈ విషయంలో పోలీసులు సోమవారం ఉదయం నుంచి అన్ని సిద్ధం చేశారు విద్యార్థులు చిన్నారులు కూడా స్వతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధమయ్యారు అన్ని దుకాణాల్లో రంగురంగుల మువ్వన్నెల జెండాలు విక్రయాలు చేస్తున్నారు గత మూడు రోజులుగా దుకాణదారులు ఇదే పనిలో ఉన్నారు

## 18న "కడప ఉక్కు ఆంధ్రుల హక్కు"
## సదస్సు జయప్రదం చేయండి



**బద్వేలు** కడప ఉక్కు సాధన కోసం కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా కమిటీ అధ్వర్యంలో కడప లో ఈనెల 18 న రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని లు పిలుపునిచ్చారు. బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సుందరయ్య భవనం నందు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పైన కేంద్ర ప్రభుత్వం శీత కన్ను వేసిందన్నారు. ఇక్కడి ప్రాంత యువత భవిష్యత్ కడప ఉక్కు అన్నారు. యువతకు భవిత కోసం కడప ఉక్కే ఏకైక పరిష్కార మార్గమన్నారు. కడప ఉక్కు ను ఆంధ్రుల హక్కు గా కడప వేదిక గా రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈనెల18 న కడప యూటీఎఫ్ భవన్ నందు రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్.గేయానంద్, రాష్ట్ర కార్యదర్శి రామన్న, ఉక్కు సాధన ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బి.నారాయణ, మాజీ నాయకులు జి.చంద్రశేఖర్ హాజరు అవుతున్నారన్నారు. ఈ సదస్సుకు జిల్లా లోని నిరుద్యోగ యువత, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు,విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు కె.శ్రీనివాసులు , కొండయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్ , గంగనపల్లి నాగార్జున, మహిళా కన్వీనర్ సి.గురుదేవి, కో కన్వీనర్ నాగేశ్వరి, పట్టణ నాయకులు ఆంజనేయులు, గురవయ్య , సురేంద్ర ,శసురేష్, బాల పెంచలయ్య, సిఐటియు నాయకులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం
### ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి** అణగారిన వర్గాలైన బీసీ, నిరుపేదల అభివృద్ధి, సంక్షేమం కోసమే సీఎం కేసీఆర్ బీసీ బంధు ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో 300 మంది బీసీ కులవృత్తి లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన బీసీలందరికీ రూ.లక్ష సాయం అందుతుందన్నారు. మొదటి విడతగా నియోజకవర్గానికి 300 మందికి అందిస్తున్నామని, విడతల వారీగా అందరికీ చెక్కులు అందిస్తామ న్నారు. ప్రభుత్వం అందించే పథకాలన్నీ ప్రజలకు చేరడంతోనే ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమ న్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకం కులవృత్తులకు ఎంతో ఉపయోగపడు తుంద న్నారు. నిరంతరంగా బీసీలకు సాయం అందు తుందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గానికి చెందిన జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, రైతు సమన్వయ సమితి నాయకులు, భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సూర్యుడి అధ్యయనం కోసం ఆదిత్య ఎల్-1

**బెంగుళూరు :** చంద్రుడి అధ్యయనం కోసం చంద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే. దానిలో భాగంగానే ఇటీవలే చంద్రయాన్-3 స్పేస్క్రాఫ్ట్ను కూడా ప్రయోగించింది. ప్రస్తుతం ఆ స్పేస్క్రాఫ్ట్ చంద్రుడి కక్ష్యలో ఉంది. ఇక ఇప్పుడు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ .. మరో చరిత్రకు శ్రీకారం చుడుతోంది. త్వరలో సూర్యుడి అధ్యయనం కోసం ఆదిత్య ఎల్-1(ంటతిబిఎజీ ఒ-1) మిషన్ను చేపట్టనున్నది. అయితే ఆదిత్య ఎల్-1 మిషన్కు చెందిన ఫోటోలను సోమవారం ఇస్రో అప్డేట్ చేసింది. బెంగుళూరులో తయారైన ఆ శాటిలైట్ ఇప్పుడు శ్రీహరికోటకు చేరుకున్నది. తొట్టతొలి సారి సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో సమాయాత్తమైంది. అయితే సెప్టెంబర్ మొదటి వారంలో ఆదిత్య ఎల్-1ను ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి.

## చీమకుర్తిలో భారీ జెండా ర్యాలీ

**ఒంగోలు** స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రకాశం జిల్లా చీమకుర్తి లో శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో దాదాపు 300 అడుగుల భారీ జాతీయ జెండా ను వెయ్యి మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా చీమకుర్తి ఎస్ఐ జి రామిరెడ్డి పచ్చజెండా ఊపి ర్యాలీ ను ప్రారంభించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. నీలిమాదేవి. స్కూల్ ఇన్చార్జ్ సిహెచ్ అశోక్ కుమార్. విద్యార్థులును ఉద్దేశించి స్వాతంత్ర సంగ్రామంలో జాతీయ నాయకులు చేసిన సేవలును జాతీయ జెండా గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేశారు.

అనంతరం ర్యాలీ చీమకుర్తి పట్టణ రహదారుల గుండా బయలుదేరి స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి నిబజూ కాలనీ వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని భారత మాత కి జై. జాతీయ జెండా ఎక్కి జై అంటూ నినాదిస్తూ ప్లే కార్డు ప్రదర్శిస్తూ పట్టణ వీధుల గుండ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పవన్వి నిలకడ లేని రాజకీయాలు

**మచిలీపట్నం** మచిలీపట్నం కలెక్టరేట్ లో మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ కి ఏదో ఒకటి మాట్లాడటం అలవాటు జనం నవ్వుకుంటారు అని లేదు...జగన్మోహన్ రెడ్డి పై బురద చల్లడం పనిగా పెట్టుకున్నాడు. రాజశేఖర్ రెడ్డి 2004 లో కదా సిఎం అయ్యింది. మీ అన్నయ్య నువ్వు కలిసి పోటీ చేసింది. 1962,63 లో తెలంగాణ ఉద్యమం జరిగింది అప్పుడు ఎవరు బాధ్యులు. పవన్ కళ్యాణ్ కూడా ఆస్తులు కొనుకుంటున్నడు ఫోటో లు దిగి పెడుతుంటాడు కదా. ఉద్దేశపూర్వకంగా బురద చల్లడం తప్పితే ఏమి లేదు, ఏదో కిరాయి తీసుకున్నాడు కదా మాట్లాడాలని అన్నారు.

జగన్మోహన్ రెడ్డి పై విపరీతమైన ద్వేషంతో ఏదో ఒకటి మాట్లాడటం, యిదంతా ఎందుకు శంశేర్ గా చెప్పు నేను చంద్రబాబు కోసం పనిచేస్తున్నాను అని, టీడీపీ, బీజేపీ , జనసెన కలిసి పోటీచేస్తామని చెప్పండి. టీడీపీ ఇంచార్జ్ పెట్టిన చోట జనసేన ఇంచార్జ్ లను పెట్టదు. నువ్వు నిజాయితీ గలవాడివి అయితే నేను చంద్రబాబు గత 2014 నుండి 2019 వరకు చేసిన పరిపాలన కొనసాగిస్తాము అని చెప్పు. జగన్మోహన్ రెడ్డి నీ అటాడించే సత్తా వున్నోడివి స్టీల్ ఫ్యాక్టరీ గురించి ఎందుకు మాట్లాడవు అంతే కేవలం జగన్మోహన్ రెడ్డి నీ అతడిస్తాను అంటావు కానీ ప్రజల సమస్యల గురించి మాట్లాడవా. సినిమా గ్లామర్ ను అడ్డం పెట్టుకొని ప్రజలను అమ్మేస్తున్నవు. వైఎస్సార్సీపీ నుండి ఎవ్వరినీ పార్టీలోని రానివ్వను అని చెప్పు యిప్పుడు బస్టాప్ నుండి టాటా మేజిక్ మాదిరిగా రండి అని ఎదురుచూస్తున్నావు. నిలకడ లేని రాజకీయాలు కట్టి పెట్టని అన్నారు.

## ఎమ్మెల్యే దుర్గయ్యను అరెస్టు చేయాలి




**మంచిర్యాల** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై తమ నిరసన కొనసాగిస్తున్నారు ఓ డైరీ నిర్వాహకురాలు. సోమవారం ఆమె హైదరాబాద్ నుంచి నేరుగా బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ చేరుకుని. ప్రధాన గేటు వద్ద తనకు న్యాయం కావాలంటూ ప్లకార్డు పట్టుకొని బైఠాయించారు. ఎమ్మెల్యే చిన్నయ్య తనను లైంగిక వేధించారని మరోసారి ఆరోపించారు.. దమ్ముంటే ఎమ్మెల్యే వెంటనే క్యాంప్ ఆఫీస్ కు రావాలని డిమాండ్ చేశారు. కాగా.. ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.. శేజల్ కు మద్దతుగా బీజేపి కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ కు తరలి వచ్చారు.. మరో వైపు ఎమ్మెల్యే మద్దతు దారులు సైతం పోలీస్ స్టేషన్ కు చేరుకోవడంతో కాస్త ఉద్రిక్త పరిస్తితి నెలకొంది .

## జింక మాంసం స్వాధీనం..ముగ్గురు అరెస్టు



**రంగారెడ్డి** రంగారెడ్డి శంషాబాద్ పరిధిలోని గగన్ పహాడ్ వద్ద ఎస్వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. జింక, దుప్పి మాంసాన్ని విక్రయిస్తుండగా ముగ్గురిని శంషాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వెంకటేష్, శ్రీను, పులి కరుణాకర్ అనే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రెండు కిలోల జింక మాంసం, 14 కిలోల దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించారు. వన్యప్రాణుల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**యాదాద్రి** యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామ జాతీయ రహదారిపై కారు సడెన్ బ్రేక్ వేయడంతో వెనక నుండి వస్తున్న లారీ అదుపు తప్పి ఢీ కొట్టడంతో కారు పల్టీ కొట్టింది. ఘటనలో కారులో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రి తరలించారు. ప్రమాదం నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించారు. బాధితులు నల్గొండ జిల్లా గుండ్లపల్లి వాసులుగా గుర్తించారుర

## నిర్మల్ డిపో మేనేజరు గా ప్రతిమరెడ్డి...



**నిర్మల్** ఆర్టీసీ నిర్మల్ డిపో మేనేజర్ గా ప్రతిమరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో భూపాలపల్లి డిపో మేనేజర్ గా పనిచేశారు. ప్రస్తుతం డిపో మేనేజర్ గా పనిచేస్తున్న ఎన్. సాయన్న నిజామాబాద్-2 డిపో కు బదిలీ పై వెళ్లారు.

## ఓపెన్ జిమ్ వ్యాయామ పరికరాలు పునరుద్దరించాలి



**వేములవాడ** పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లో వ్యాయామ పరికరాలను పునరుద్దరించాలని బీజేపీ నాయకుడు ముప్పిడి శ్రీధర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత నాలుగు ఏళ్ల కిందట నెలకొల్పిన ఓపెన్ జిమ్ లో పరికరాలకు బేరింగులు పోవడంతో ప్రజలకు అసౌకర్యంగా ఉన్నాయని తెలిపారు. దీంతో వ్యాయామం చేసే సమయంలో ప్రజలు గాయాలపాలవుతున్నారని అన్నారు. సంక్రమంగా లేని పరికారాలతో వ్యాయామం చేయడం వల్ల అనేక ఇబ్బందులు పడాల్సివస్తుందని తెలిపారు. దీనిపై గతంలో పనిచేసిన మునిసిపల్ కమిషనర్, ప్రస్తుతం పనిచేస్తున్న కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అయినప్పటికీ ఓపెన్ జిమ్ లో ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా ఓపెన్ జిమ్ లో వ్యాయామ పరికరాయాలను యధాస్థితిగా పునరుద్దరించాలని కోరారు.

## కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులను అందజేయాలి



**వేములవాడ :** రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని సోమవారం జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య కళాకారులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులను అందజేయాలని, అర్హులైన వృద్ధకళాకారుల నుండి కొత్తగా వృద్ధాప్యపింఛన్లను ధరఖాస్తులను స్వీకరించి, వృద్ధ కళాకారులకు పింఛన్లను మంజూరు చేయాలని కోరారు. హెల్త్ కార్డులను, బస్సుపాసులను, ప్రమాదబీమా సౌకర్యమును కల్పించి, కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. తెలంగాణరాష్ట్రం సాధించేవరకు అనేక ఉద్యమ ధూమ్ ధాం కార్యక్రమాలలో పాల్గొన్న ఉద్యమకళాకారులను ప్రభుత్వం గుర్తించి, అర్హులైన వారికి నెలకు 20వేల రూపాయల గౌరవ వేతనం చెల్లించి, కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాసంస్థల వ్యవస్థాపకఅధ్యక్షులు యెల్ల పోశెట్టి, సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డురాములు, జిల్లా అధ్యక్షులు సావనపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వారాలదేవయ్య, కోశాధికారి బుర్రిశంకరయ్య, ప్రెస్ మీడియా కార్యదర్శి బొడ్డు నారాయణ, ఎండి ముస్తఫా, గుమ్మడి రాజేశంగౌడ్, మానువాడ లక్ష్మీనారాయణ, బిల్లా వెంకట నరసయ్య, గడిగంటిచంద్రయ్య, ఆడెపు చందు,లింగాల రాజిరెడ్డి డొంగరి లక్ష్మీరాజం, పెంద్యాల బాల్ రెడ్డి, గుర్రం లక్ష్మీనారాయణ గౌడ్, చొక్కి లచ్చయ్య, కముటం రాజేశ్వర్, గోగుల రాములు తదితర కళాకారులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కువ సంపాదన తెలంగాణదే

తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక పురోగతి కూడా ఆదాయం పెరగడానికి కారణమైంది. హైదరాబాద్ ఆదాయానికి ప్రధాన వనరుగా మారింది. ఫలితంగా గుజరాత్, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు లాంటి రాష్ట్రాలు వెనక్కి వెళ్లిపోయాయి.

### కేంద్రానికి భారీగా పన్నులు

తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నట్లే టాక్సుల రూపంలో తెలంగాణ రాష్ట్రం భారీగా కేంద్రానికి మనీ ఇస్తుంటే కేంద్రం మాత్రం నిధులు సరిగా ఇవ్వట్లేదు. గత 5 ఆర్థిక సంవత్సరాల్లో కేంద్రం, తెలంగాణకు ఇచ్చిన నిధులు 6 శాతమే పెరిగాయి. అదే సమయంలో కేంద్రానికి దేశవ్యాప్తంగా పన్నుల నుంచి ఆదాయం 24.5 శాతం పెరిగింది. ఆ విధంగా కేంద్రం తెలంగాణకు సరైన న్యాయం చెయ్యట్లేదని ఈ డేటా నిరూపిస్తోంది.

## కాగ్ సంచలన రిపోర్ట్

ఆడిటింగ్ విభాగం కాగ్ వెల్లడించింది.అయితే ఈ ద్వారకా ఎక్స్‌ప్రెస్ నిర్మాణ వ్యయానికి సంబంధించి కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఇచ్చిన వివరణను కూడా కాగ్ ప్రస్తావించింది. ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే ను అతి తక్కువ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లతో 8 రోడ్ల నిర్మాణంగా విస్తరించాలని మొదట నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల మధ్య ట్రాఫిక్ లేకుండా వేగంగా వెళ్లేందుకు వీలుగా తర్వాత లైన్ల సంఖ్య పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఈ నిర్ణయమే ద్వారకా ఎక్స్‌ప్రెస్ నిర్మాణ వ్యయం పెరగడానికి కారణమైందని పేర్కొన్నట్లు తెలిపింది. రోజువారీగా 55,432 ప్యాసింజర్ వాహనాలు ప్రయాణిస్తాయనే లెక్కతో నిర్మించిన 8 లైన్ల నిర్మాణానికి ప్లానింగ్ లేదని పేర్కొంది. ఇది ఒక్కటి మాత్రమే కాదని.. దేశ వ్యాప్తంగా భారత్‌మాలా పరియోజన కింద నిర్మించిన ప్రాజెక్టుల్లో చాలా వరకు ఆమోదం పొందిన వ్యయం కంటే 58 శాతం అధికంగా ఖర్చుయ్యాయని కాగ్ వెల్లడించింది. దీంతోపాటు ప్రాజెక్టుల్లో మొదట నిర్ణయించిన దానికంటే తర్వాత మార్పులు చోటు చేసుకోవం కూడా నిర్మాణ ఖర్చు పెరగడానికి కారణం అయిందని కాగ్ తెలిపింది.

## బీజేపీ హవా, చంద్రబాబు ప్రభ

చౌరస్తా వద్ద కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో.. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కామారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. దాదాపు రూ.28 కోట్ల ఖర్చుతో సెంట్రల్ లైటింగ్, ఆరు లేన్ల రోడ్డు, స్వాగత తోరణ కమాన్, సెంట్రల్ మీడియన్ ఏర్పాటు చేయడం పట్ల కేటీఆర్ అభినందనలు తెలిపారు.నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం రూ.25 కోట్లు మంజూరు చేయాలని గంప గోవర్ధన్, సీఎం కేసీఆర్‌ను కోరగా, రూ.25 కోట్లు మంజూరు చేస్తూ ఈ రోజే ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. కామారెడ్డి పట్టణంలో మున్సిపల్ డిపార్ట్‌మెంట్ రోడ్లు, స్టేడియం, ఇంటర్నల్ రోడ్ల కోసం రూ.20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీంతో వాటిని కూడా మంజూరు చేస్తామని తెలిపారు. గంప గోవర్ధన్ అత్యంత సౌమ్యుడని, కామారెడ్డి నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించి, జిల్లా కేంద్రంగా మార్చి, కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు, మెడికల్ కాలేజీలు, రోడ్లు వంటి మంచి పనులు చేయించుకుంటున్నారని మంత్రి కేటీఆర్ వివరించారు.ఎమ్మెల్యే సురేందర్‌ను ఈసారి 70 వేల మెజారిటీతో గెలిపించాలని కేటీఆర్ పిలుపు ఇచ్చారు. గత ఎన్నికల్లో ఆయనకు అత్యధిక మెజారిటీ ఇచ్చారని అన్నారు. పొలాలకు 3 గంటల కరెంటు చాలని రేవంత్ రెడ్డి అంటున్నారని, కరెంటు కోసం బతిమాలుకున్న రోజులు మర్చిపోదామా? అని అడిగారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఇవ్వలేదని గతంలో రేవంత్ రెడ్డే చెప్పారని గుర్తు చేశారు. ఏ పార్టీ అయినా సరే రైతులు ముందుగా కరెంట్ గురించి ఆలోచించాలని మంత్రి కేటీఆర్ అన్నారు.

## విస్సన్నపేట దళితల భూముల్లో వైసీపీ నేతల దోపిడీ

తెలిపారు. అలాగే గ్రీన్ ట్రిబ్యునల్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఉత్తరాంధ్ర భూములను దోచేస్తుంటే మాట్లాడేవాడు లేడని, స్థానిక ఎమ్మెల్యేలు కూడా వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు.విస్సన్నపేట గ్రామంలో అనుమతులు లేనిచోట రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఇక్కడ ఉన్న 600 ఎకరాలు పోరంబోకు, దళితుల భూములని, అంతేకాదని, ఇది క్యాచ్‌మెంట్ ఏరియా అన్నారు. తెలంగాణలోను ఇలాగే దోచేస్తే తన్ని తరిమేశారన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియాలో రియాల్టీ వ్యాపారం ఎలా చేస్తారని ప్రశ్నించారు. తాను సీఎం జగన్‌కే చెబుతున్నానని, మధ్యలో వచ్చి మాట్లాడే మంత్రులను పట్టించుకోనన్నారు. సీఎంగా ఉంటూ ఆయన చేసే అవినీతిని బయటపెడతామన్నారు. ఈ అక్రమాలకు జగన్, రెవెన్యూ శాఖ, కలెక్టర్, అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రాథమిక హక్కులను ఎలా ఉల్లంఘిస్తారని ప్రశ్నించారు. ఇక్కడ దళితులకు ఇచ్చిన భూములు ఉన్నాయని, ఇక్కడ రోడ్లు ఎలా వేస్తారు? అని నిలదీశారు. అడ్డగోలుగా భూములను దోచేస్తుంటే కలెక్టర్ ఏం చేస్తున్నారన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లేదు జాబ్ క్యాలెండర్ లేదు కానీ వేల కోట్లు దోచుకోవడానికి వైసీపీ నాయకులు రియల్ ఎస్టేట్ వెంచర్లు మాత్రం వేస్తారన్నారు. గ్రామాల్లో కనీసం రోడ్లు లేవని, కానీ ఇక్కడి రియాల్టీ వెంచర్‌లో 100 అడుగుల రోడ్లు, హెలిప్యాడ్ ఉందన్నారు. దళితుల భూములు, సాగునీటి ప్రాజెక్టులు ఆక్రమించి రూ.13వేల కోట్ల దోపిడీకి పాల్పడ్డారన్నారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూములు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. స్థానిక రైతులు భూకుంభకోణంపై ఫిర్యాదు చేశారని, అందుకే దీనిని పరిశీలించేందుకు వచ్చినట్లు చెప్పారు.

## స్వాతంత్ర దినోత్సవ రాష్ట్రపతి సందేశం


ఆదివాసీల అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మన మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ ఏడాది చంద్రయాన్-3 ప్రయోగం చేపట్టాం. చంద్రయాన్-3 జాబిల్లిపై కాలు మోపే ఘడియ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం. సౌర, పవన విద్యుదుత్పత్తి పెంచే కార్యక్రమాలు చేపట్టాం. 2047 లోగా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండాలి" అని ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు.

## రతి ఒక్కరూ దేశభక్తిని చాటుతూ తమ ఇంటిపై జాతీయ జెండా ఉంచాలి

**- బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండా తిరంగా భారీ ర్యాలీ**

**- పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**మంథని( ప్రశ్న న్యూస్)** అజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు ఇంటింటికి జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ మండల శాఖ, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఈ ర్యాలీ మంథని రాంరెడ్డి కాంప్లెక్స్ నుండి మంథని పురా వీధులగుండ కృష్ణవేణి,



కాకతీయ,అలోక్ పాఠశాలల విద్యార్థులు, బీజేపీ నాయకులతో కలిసి 200 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా భారీ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతకి జై,వందేమాతరం నినాదాలతో మంథని పట్టణం మార్మోగింది. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతు దేశ ప్రజలలో దేశ భక్తిని మరింత పెంపొందించడానికి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో మన దేశం అగ్రగామిగా దినదినం అభివృద్ధి చెందుతుందన్నారు. నేడు ప్రపంచ దేశాలకు భారతదేశం ఒక మార్గదర్శకంగా మన ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్నారన్నారు. నేషన్ ఫస్ట్ ఫ్యామిలీ నెక్స్ట్ అనే నినాదంతో ముందుకు సాగుదాం, ప్రపంచంలోనే మన దేశానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. మన దేశాన్ని విశ్వ గురువుగా చేయడానికి ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.

ప్రపంచ దేశాల అన్నిటికి మన దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా ప్రపంచంలోనే అతి ఎత్తైన విగ్రహంగా స్వరాజ్యమే నా జన్మ హక్కు అని చాటి చెప్పిన మన భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యత ప్రతిమ విగ్రహాన్ని స్థాపించి దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేశారని కరోనా మహమ్మరి కాలంలో మన దేశ ప్రజలనే కాకుండా ప్రపంచ దేశాలకు టీకాలు అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఘనత కూడా మన దేశానికి దక్కిందని అధికారులు, నరేంద్ర మోదీ వల్లనే సాధ్యమైందని తెలిపారు. అదేవిధంగా మన మంథని నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఉంచుకొని దేశభక్తినీ, దేశ ఔన్నత్యాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కొ కన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతి కుమార్, నియోజకవర్గం ఇంచార్జ్ చిలువరి సతీష్,మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్ , కోరబోయిన మల్లిక్, ఎడ్ల సదశివ్, సబ్బాని సంతోష్,బోయిని నారాయణ, రేపక శంకర్, బుర్ర రాజు గౌడ్, షరీఫుద్దీన్, గురువేష్, కనుకుంట్ల సుధాకర్, బోసెల్లి శంకర్, దీకొండ రవి, అలవెని సమ్మయ్య, పార్వతి విష్ణు, ఆ ఇంటి మల్లేష్, తోట నాగరాజు, ఉప్పు వరుణ్, ఇసంపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## కింది స్థాయి నాయకుల్లో పెరుకు పోయిన అసంతృప్తి

అసంతృప్తిని పోగొట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్థానిక ఎంఎల్ఏ లకు ఆదేశాలిచ్చినప్పటికి సత్ఫలితాలు రాకపోవడంతో మరోసారి దీనిపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కేసీఆర్ ఆదేశించినట్టు సమాచారం. అయితే అసంతృప్తి ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో ప్రతికూల పరిస్థితి తప్పదనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యేలే బాస్ లు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల భాధ్యతను ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేలకు అప్పగించింది. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలే బాస్ లు. గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ, నూతన భవనాల నిర్మాణం, వంటి ఇతరాత్ర పనులేవైనను ఎంఎల్ఏ లే టెండర్లు వేస్తున్నారు. పార్టీని నమ్ముకొని ఏళ్ల తరబడి పని చేస్తున్న వారికి ఎలాంటి పనులు కేటాయించడం లేదనేది కింది స్థాయి కేడర్ ఆరోపిస్తున్న అంశం. టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు ఎమ్మెల్యేల భాగస్వామ్యంతో పనులు చేస్తున్నారు. అయితే కేడర్‌కు మాత్రం పార్టీ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదు. గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలకు ఎమ్మెల్యే వచ్చినను,ఇతర కార్యక్రమాలు చేపట్టినను ప్రజలను సమీకరించడం, అందుకయ్యే ఖర్చు మాత్రం కింది స్థాయి కేడరే భరించాల్సి వస్తుంది. ఎవరైనా తమకు పనులు కేటాయించాలి అని అడిగితే వారిపై వేధింపులకు పాల్పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాక పార్టీలో ఉన్నప్పటికీ వచ్చే ఎన్నికల్లో ఎవరికి మద్దతిచ్చి ఓట్లు వేస్తారనేది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది.ఇలాంటి పరిస్థితులు రాబోయే ఎన్నికల్లో తీవ్ర వ్యతిరేక ప్రభావం చూపుతాయని పార్టీ అధిష్టానం ఆందోళన చెందుతున్నది. ఒక్క నియోజకవర్గం, ఒక ప్రాంతమని కాదు రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లోను ఇదే పరిస్థితి ఉందని పార్టీ నాయకులు తెలుపుచున్నారు.మ్మెల్యేలపై నివురుకప్పిన నిప్పులా తీవ్ర అసంతృప్తి గ్రామస్థాయి నుంచి పార్టీ నేతల్లో సిట్టింగ్ ఎంఎల్ఏ లపై తీవ్ర వ్యతిరేకత నివురుగప్పిన నిప్పులా ఉంది. పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పర్యటనలు, అభివృద్ధి కార్యక్రమాలలో తరచు నిరసనలు ఎదురవు చున్నాయి. ఈ నేపద్యంలోనే పలు సర్వేల్లో సైతం కింది స్థాయి కేడర్ ఆగ్రహంగా ఉన్నదని అధిష్టానానికి నివేదిక అందడంతో గతంలోనే కేసీఆర్ హెచ్చరికలు జారీ చేశారు.నియోజక వర్గాల్లోని ఎమ్మెల్యేలంతా నాయకులను, కేడర్‌ను శాంతపర్చాలని, వారితో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. అయితే ఎమ్మెల్యేలు దీన్నిపై అంతగా దృష్టి సారించలేదు. అయితే వచ్చే ఎన్నికల్లో వారి ఓట్లు ఇతర పార్టీలకు మళ్ళే అవకాశం ఉందని అధినేత పసిగట్టారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఓటు కీలకమని భావించిన కేసీఆర్ మరోసారి కింది స్థాయి క్యాడర్ లో నెలకొన్న అసంతృప్తి పై పకడ్బందిగా చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యేలకు గట్టి ఆదేశాలిచ్చినట్లు సమాచారం నాయకులు, శ్రేణుల్లో నెలకొన్న అసంతృప్తిపై దృష్టి కింది స్థాయి నాయకులకు పార్టీ ఎమ్మెల్యేలు ప్రాధాన్యత ఇవ్వకపోగా, చెప్పిందే వేదంగా అనుసరించాలనే ఆదేశాలు జారీ చేస్తుండటంతో వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీనిపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. వారిలోని అసంతృప్తిని ఎలా పరిష్కరించాలని పార్టీ సీనియర్ నాయకులతో ఫాంహౌజ్‌లో మంతనాలు జరుపుతున్నారని సమాచారం. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో మాట్లాడుతు సెకండరీ కేడర్‌లోని అసంతృప్తిపై ఆరా తీసినట్లు సమాచారం. మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఇక ఇప్పటి నుంచి జరిగే పనులు, సంక్షేమ పథకాలతో పాటు రాబోయే కాలంలో సైతం గుర్తింపు ఇస్తామనే భరోసా కల్పించే చర్యలు చేపట్టబోతున్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యేలకు సైతం గట్టిగా చెప్పినట్లు తెలిసింది. గ్రామాల్లో ప్రధానంగా పార్టీపై గాని స్థానిక ఎమ్మెల్యేపై గాని అసంతృప్తితో ఉన్నారనే వివరాలను సేకరించి అలాంటి వారితో చర్చించి పార్టీ విధానాలను ప్రభుత్వ పనితీరును వివరించి వారి సమస్యలను పరిష్కరించి శాంత పర్చాలని పార్టీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఆదేశించినట్లు సమాచారం. కింది స్థాయి నాయకుల్లో నెలకొన్న అసంతృప్తి పోగొట్టని వారికి ఈ సారి టికెట్ కష్టమేననే సంకేతాలను సైతం ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. మరి ఎమ్మెల్యేలు ఏమేరకు అసంతృప్తిని తగ్గిస్తారో వేచి చూడాల్సిందే.

## ఇంటర్‌లో ఇంటర్నేషనల్ సిలబస్

ముందుగా విస్తృతంగా అధ్యయనం, కసరత్తు చేయాలన్నారు. విద్యార్థుల ప్రయోజనాలు నెరవేర్చేలా, విద్యావ్యవస్థ అవసరాలను, విద్యార్థుల లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ అధ్యయనం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమర్థతను పెంచడం, సజావుగా బోధనచేసేలా ఏంచేయాలన్న దానిపై చర్చించాలన్నారు. ఏపీ స్కూళ్లలో ఏఐలో మరిన్ని అంశాలను నేర్చుకునేందుకు వీలుగా ఇంటర్నేషనల్ అకడమిక్ కమ్యూనిటీలో ప్రసిద్ధ సంస్థలను భాగస్వామ్యం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశించారు. పైలట్ పద్ధతిలో వివిధ సంస్థల కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆ తర్వాత పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఏఐలో క్రియేటర్లుగా మారడం ఎలా అన్నది మరొక ప్రధాన అంశమన్నారు. అందుబాటులో ఉన్న ఏఐని వాడుకుని దాన్ని బోధనలో, సబ్జెక్టు పరిజ్ఞానాన్ని పెంచుకోవడంలో వినియోగించుకోవాలన్నారు.ఉన్న సబ్జెక్టులను మరింత మెరుగ్గా నేర్చుకోవడానికి కూడా ఏఐని వినియోగించుకోవాలని సీఎం జగన్ సూచించారు. కొత్త తరహా సబ్జెక్టులను నేర్చుకునేందుకూ ఏఐని వినియోగించుకోవాలన్నారు. అధ్యాపకుల కొరత, కంటెంట్ల కొరతను నివారించడానికి ఏఐ వినియోగపడుతుందన్న సీఎం దీనిపై ప్రధానంగా దృష్టిపెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పాఠశాల విద్యలో కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో మెరుగైన విద్యా విధానాలు అందాలన్నారు. ఏపీలో ఒక విద్యార్థి పదోతరగతి సర్టిఫికెట్ తీసుకున్నా, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ తీసుకున్నా వాటికి ప్రపంచంలో ఎక్కడైనా.. విలువైనదిగా ఉండాలన్నదే లక్ష్యమని జగన్ తెలిపారు. శాస్త్రసాంకేతిక, ఆర్థిక, వ్యాపారం, ఇతర రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యంగా ఉండాలన్నారు. గతంలో నాకన్నా ముందు ఒక ప్రభుత్వం ఉండేది కాని, ప్రభుత్వ స్కూళ్లను, విద్యార్థులను గాలికొదిలేసిందన్నారు. మనం వచ్చాక అనేక మార్పులు తీసుకొచ్చి, ప్రపంచంలో అన్ని అవకాశాలు పొందేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు.సాధారణ ఆలోచనలతో కాకుండా మెరుగైన ఆలోచనలతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించే ప్రక్రియ కొనసాగాలని సీఎం జగన్ సూచించారు. నాయకులుగా ఉండే వ్యక్తులు మార్పులను స్వాగతిస్తూ, పేద విద్యార్థులకు మంచి జీవితాన్ని అందించాలన్నారు. సులభంగా నేర్చుకునే విధానాన్ని, విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేలా, వారిలో సృజనాత్మకత పెంచేందుకు నిరంతరం కృషిచేస్తున్నామన్నారు. అలాగే విద్యావిధానం జాబ్‌ఓరియెంటెడ్‌గా ఉండాలన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న థియరీ జీవితంలో ఏ మేరకు ప్రాక్టికల్‌గా ఉపయోగపడుతుందో ప్రశ్నించేదిగా ప్రశ్నాపత్రాలు ఉండాలని ఆదేశించారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకూ విద్యావిధానంలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించాలన్నారు.

### ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని రాఘవులు నగర్ లో ఏర్పాటు చేసిన మా "న్యాయ గృహ " లో ఉన్న "అంబేద్కర్ ఉచిత న్యాయ సలహా కేంద్రం" ద్వారా మా కార్యాలయంలో మంథని మున్సిఫ్ కోర్టు నుండి మొదలుకొని రాష్ట్ర గౌరవ హైకోర్టుతో పాటు దేశ అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీంకోర్టు వరకు అన్ని రకాల సివిల్ క్రిమినల్ కేసుల దాఖలు కోసం సీనియర్ న్యాయ నిపుణులచే న్యాయ సలహాలు, రాష్ట్ర, జాతీయ మానవ హక్కుల కమీషన్లు,లోకాయుక్తతో పాటు గ్రీన్ ట్రిబ్యునల్ ఢిల్లీ, చెన్నై బెంచ్ లలో కేసుల దాఖలుకు అవసరమైన న్యాయ సలహాలు, రాష్ట్ర సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, అప్పీల్ దరఖాస్తులు, లోకాయుక్త దరఖాస్తులు ఉచితంగా ఇవ్వబడుననీ ఇనుముల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా భారత రాజ్యాంగంతో సహా అన్ని రకాల చట్టాల పుస్తకాలు, న్యాయ శాస్త్ర గ్రంధాల రెఫరెన్స్ కోసం తెలుగు, ఇంగ్లీషు భాషల పుస్తకాలతో ఏర్పాటు చేసిన "ఉచిత రెఫరెన్స్ లైబ్రరీ" సౌకర్యం కూడా కలదనీ అన్నారు. మంథని ప్రాంత ప్రజలు న్యాయ సలహాల కోసం,చట్టాల అవగాహన కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని మా న్యాయ సలహా కేంద్రం సేవలను పొందాలని ఇనుముల సతీష్ కోరారు.

## మంథని ఆర్డీవోకు ఘన సన్మానము



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథనికి ఇటీవల నూతనంగా వచ్చిన హనుమ నాయక్ ను మంథని సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసి, శాలువ తో సన్మాన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కనవేన శ్రీనివాస్ యాదవ్ కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు, బిట్టు పెల్లి సర్పంచ్ పోగుల సదానందం, పెద్దం పెట్ ఎంపీటీసీ బర్ల శ్రీనివాస్. పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదు పట్ల స్పందిస్తాం

**జగిత్యాల** గ్రీవెన్స్ డే ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదు పై స్పందించి బాధితులకు న్యాయం అందించే విధంగా పని చేయడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌తెలిపారు..సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన 31అర్జీదారుల నుండి ఫిర్యాదులు, అర్జీలు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## పేద బిడ్డలకు చదువు ఆర్థికబారం కావద్దన్నదే మా ఆలోచన

**- బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యా వైద్య రంగాలకు పెద్దపీట**

**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



**మంథని( ప్రశ్న న్యూస్)** పేదింటి బిడ్డల చదువులు తల్లిదండ్రులకు ఆర్థికబారం కావద్దన్నదే మా ఆలోచన అని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సోమవారం పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా బస్సు పాస్‌లను మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో మంది పేద బిడ్డలు ఆర్థిక స్థోమత లేక చదువులకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకోవాలనే తపన, ఆరాటం, ఆకాంక్ష ఉన్నా ఆర్థిక పరిస్థితులు వారి భవిష్యత్‌కు అడ్డుపడుతున్నాయని, అలాంటి పరిస్థితులు ఏ బిడ్డికు రావద్దన్నది ఆలోచన చేస్తున్నామని, ఇప్పటికే ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే పేద బిడ్డల ఆకలి తీర్చేలా మధ్యాహ్న బోజనం, ట్యూషన్ ఫీజు ఇతరత్రా సేవలు అందించామని ఆయన గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకుని ఆకాశమే హద్దుగా ఎదుగాలన్నదే తమ ఆకాంక్ష అని, ఈ క్రమంలో రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో ఉన్నత చదువులు చదువుకునే పేద విద్యార్థులకు హస్టల్ వసతి కల్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అనేక ఏండ్లు ఈ ప్రాంతాన్ని పరిపాలన చేసిన పాలకులు ఏనాడు పేద బిడ్డల భవిష్యత్ గురించి ఆలోచన చేయలేదన్నారు. పాలకులు ఉన్నత చదువులు చదువుకున్నా గొప్పగా ఆలోచన చేయలేదని,తమ కుటుంబం ఆనందంగా ఉంటే చాలనుకున్నారే కానీ పేద బిడ్డల గురించి ఏనాడు పట్టించుకోలేదనీ విమర్శించారు. గత పాలకుల స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు నేటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో నిధులు కేటాయించి సున్నాలు వేసే వరకు వాళ్లు పట్టించుకోలేదని, అలాంటి దుస్థితి మన ప్రాంతంలో ఉండేదన్నారు. విద్యార్థి దశలోనే ప్రతి విషయాన్ని అవగతం చేసుకుని చర్చించుకోవాలని, తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలన్నారు.మన తలరాతలు మార్చేది కేవలం ఓటుహక్కు మాత్రమేనని, ఆ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడంలో ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలనీ కోరారు. మంచి నాయకుడిని ఎన్నుకుంటే మన భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తారని అన్నారు. ఈ ప్రాంతానికి, ఈ మట్టి గడ్డపై పుట్టిన వారు మాత్రమే మన గురించి ఆలోచన చేస్తారని, ముత్తారం మండలానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి కేకే రెడ్డి గొప్పగా ఆలోచన చేసి పేద బిడ్డలకు బస్‌పాస్‌లు ఇప్పించాలని తనతో చెప్పారని, ఏదైనా పని చెప్పితే చేస్తారనే నమ్మకం ఉండాలని, అలాంటి నమ్మకం తనపై ఉంచడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన కేకే రెడ్డి ఆలోచన చేసినట్లుగా గత పాలకులు ఏనాడు ఆలోచన చేయలేదని, అలా చేసి ఉంటే మన భవిష్యత్ మరోలా ఉండేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వైద్య రంగాలకు పెద్దపీట వేశారని, విద్యా వైద్య రంగాల్లో అనేక మార్పులు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. కానీ పాలకుల తీరుతోనే కొంత ఇబ్బందులు తప్పడం లేదని, అలాంటి పరిస్థితులు రాకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లను ఆయన అందజేశారు.

## సైబర్ నేరం పై తక్షణమే ఫిర్యాదు చేయడంతో రూ.2,54,000 రికవరీ

**- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అనుమానాస్పదం గా వచ్చే లింక్స్ ను క్లిక్ చేయవద్దుని, ,సైబర్ మోసానికి గురి అయితే 1930 లేదా డయల్ 100 కి తక్షణమే ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు..మెగా కంపెనీలో సూపర్వైజర్ గా పని చేస్తున్న వినోద్ కుమార్ కి తన బ్యాంక్ అకౌంటులో మినిమమ్ బ్యాలెన్స్ మెయింటైన్ చేయనందున క్లోజ్ చేస్తున్నామని మెసేజ్ రావడం వల్ల గూగుల్ లో బ్యాంక్ కస్టమర్ కేర్ నెంబర్ గురించి తెలుసుకొని ఆ నెంబర్ ఫోన్ చేయడం ద్వారా ఆ యొక్క నెంబర్ నుండి మాట్లాడిన సైబర్ నేరగాడు వినోద్ కి గూగుల్ ప్లే స్టోర్ నునీడి క్విక్ సపోర్ట్ అనే అప్లికేషన్ డౌన్లోడ్ చేయవలసిందిగా తెలిపాడు. వెంటనే ఆ యాప్ డౌన్లోడ్ చేసిన వినోద్ ఇదే మొబైల్ నెంబర్ తన యొక్క ఇంకో బ్యాంక్ అకౌంట్ కి లింక్ ఉండటం వల్ల ఆ యొక్క అకౌంట్ లో ఉన్న 4,70,000 రూపాయలను సైబర్ నేరగాడు క్యూబిక్ యాప్ ను ఉపయోగించి విత్ డ్రా చేసుకొన్నాడు.. వెంటనే మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే 1930కి కాల్ చేసి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ సంప్రదించగా కేసు నమోదు చేసి ఆ యొక్క కేసును సైబర్ టీంకు అప్పగించగా వారు కేసును ఛాలెంజింగ్ గా తీసుకొని రూపాయలు 2,54,000 రికవరీ చేసి సోమవారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బాధితునికి అమౌంట్ రికవరీ కాపీని అందజేశారు.. పై సైబర్ నేరం చెదనలో కీలక పాత్ర వహించి బాధితుడికి డబ్బులను రికవరీ చేయడం లో కీలక పాత్ర పోషించిన ఐటీ సెల్ ఎస్.ఐ దినేష్ , ఐటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సైబర్ నేరగాళ్ళ వలలో పడి ఎవరైనా నగదును నష్టపోతే వెంటనే సైబర్ హెల్ప్లైన్ నంబర్ 1930 లేదా డయల్ 100 కు చేయవచ్చని లేదా(లిలిలి.ఇ౯ఎవతీఇ౯తీతిఎవ.ఐనీల.తిని) వెబ్ సైట్ ద్వారా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చని తక్షణ ఫిర్యాదుతో పోగొట్టుకున్న నగదును తిరిగి పొందడానికి అవకాశం ఉంటుంది అన్నారు.ఫిర్యాదు అందిన తరువాత సంబంధిత పోలీసు అధికారులు త్వరితగతిన పరిశీలించి, ధృవీకరించి అట్టి విషయాన్ని బ్యాంకులకు మరియు ఏ వాలెట్ ద్వారా నగదును కోల్పోయారో ఆ యాజమాన్యానికి పంపి కోల్పోయిన నగదును నేరగాళ్లకు చెందకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

**- ఇంఛార్జి కలెక్టర్ డికే బాలాజీ**

**తిరుపతి** 77వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు ఈ నెల 15 వ తేదీ జరుగుచున్న సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ డికే బాలాజీ సంబంధిత అధికారులతో కలిసి ముందస్తు ఏర్పాట్ల సన్నద్ధతపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ 8 శకటాలు, వివిధ శాఖలకు చెందిన 13 స్టాళ్ళ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ఉట్టి పడేలా చేపట్టాలని ఆదేశించారు.

కార్యక్రమంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, జనరేటర్ ఏర్పాటు ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ వారిని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిఆర్ డిఎ, మెప్మా ద్వారా జీవనోపాదులు మరియు బ్యాంకు లింకేజి కింద రూ. 490.92 లక్షల మెగా చెక్కు ను లబ్ధిదారులకు అందచేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ, కనక నరస రెడ్డి, డిఎంహెచ్ ఓ శ్రీహరి, పిడి లు డిఆర్డిఏ జ్యోతి, రాధమ్మ, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, అర్బన్ తాశిల్దార్ వెంకట రమణ, ఎపిడి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



## సాయిపల్లవి బతికపోయింది...

# కీర్తి సురేశ్ బలైంది

### - భోళాశంకర్‌పై నెటిజన్ల విమర్శలు

మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ సినిమా ప్రేక్షకులను ముఖ్యంగా మెగా ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశ పరిచింది. సినిమా పై యాంటీ మెగా ఫ్యాన్స్ ట్రోల్స్ చేస్తున్నారు. తమిళ సూపర్ హిట్ మూవీ వేదాళంను భోళా శంకర్‌గా రీమేక్ చేసి తప్పు చేశారని అంటూ కొందరు విమర్శలు చేస్తూ ఉంటే కొందరు మాత్రం చిరంజీవి ఈ రీమేక్ చేయకుండా ఉండాల్సింది కాదని కొందరి అభిప్రాయం. రకరకాలుగా భోళా శంకర్‌ను ట్రోల్ చేస్తున్నారు. తాజాగా సాయిపల్లవి పేరుతో ఈ సినిమాపై ట్రోల్స్ చేస్తున్నాయి. చిరంజీవికి చెల్లి పాత్రలో కీర్తి సురేష్ నటించిన విషయం తెల్సిందే.ఆమె పాత్రకు మరియు నటనకు మంచి మార్కులు పడ్డాయి. అయితే ఈ పాత్రకోసం మొదట కీర్తి సురేష్‌ను కాకుండా సాయిపల్లవిని సంప్రదించారు. సాయి పల్లవి మరియు చిరంజీవి మధ్య ఈ విషయమై ఒకానొక సమయంలో ఒక స్టేజ్ పై చర్చ కూడా వచ్చింది. భోళాశంకర్ లో చిరంజీవి కి చెల్లి పాత్రలో నటించేందుకు సాయి పల్లవి నిరాకరించడం అనేది అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడు అదే విషయమై కొందరు సోషల్ మీడియా ద్వారా ట్రోల్స్ చేస్తూ భోళా శంకర్ ను విమర్శిస్తున్నారు. భోళా శంకర్ సినిమా లో చిరంజీవి చెల్లెలు పాత్రను సాయి పల్లవి చేయకుండా ఉండటం వల్ల పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది. ఆమె కనుక భోళా శంకర్ ను చేసి ఉంటే కెరీర్ లోనే బిగ్గెస్ట్ ఫ్లాప్ అన్నట్లుగా నిలిచేది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సాయి పల్లవి తిరస్కరించి మంచి పని చేసింది. కానీ భోళా శంకర్ లో చెల్లి పాత్ర చేసి కీర్తి సురేష్ బలైపోయింది అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

## నిఖిల్ మరో పాన్ ఇండియామూవీ



ఇండస్ట్రీలో టాలెంట్‌తో పాటు అదృష్టం కూడా ఉండాలి. అయితే ఆ అదృష్టాన్ని అరచేతిలో పట్టుకొచ్చుకున్న బ్యూటీ సంయుక్త మీనన్. ఇప్పుడీ మలయాళ బ్యూటీ సంయుక్త మేనన్ తెలుగు చిత్రసీమలో గోల్డెన్ లెగ్ బ్యూటీగా మారిపోయిన సంగతి తెలిసిందే. 'బింబిసార' 'భీమ్లా నాయక్' 'సార్' 'విరూపాక్ష' వంటి బ్యాక్ టు బ్యాక్ నాలుగు సక్సెస్ లు అందుకోవడంతో టాలీవుడ్ లక్కీ ఛార్మ్ గా ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. త్వరలోనే కల్యాణ్ రామ్ డెవిల్ చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాబోతుంది. అయితే ఇప్పుడీ కేరళ కుట్టికి మరో బడా ఛాన్స్ వచ్చింది. యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ తో కలిసి నటించే అవకాశం దక్కించుకుంది. కార్తికేయ 2 సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో హిట్ అందుకున్న నిఖిల్.. ఇప్పుడు వరుసగా పాన్ ఇండియా చిత్రాలను చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే స్వయంభూ అనే పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ కూడా చేస్తున్నారు. నిఖిల్ కెరీర్ లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కు తోంది. ఇప్పుడీ చిత్రంలోనే నిఖిల్ సరసన నటించేలా సంయుక్త మేనన్ ఛాన్స్ ను అందుకుంది. స్వయంభూ సినిమా విషయాని కొస్తే.. దీని అర్థం స్వయంగా ఉద్భవించినదని అర్థం. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ సంయుక్తంగా కలిసి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ లో యుద్ధ భూమిలో శత్రువులతో పోరాడుతున్న యోధుడిలా కనిపించారు నిఖిల్. ఈ మూవీ సోసియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతోంది. ఇది నిఖిల్‌కు 20వ సినిమా కావడం విశేషం. ఆయన కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందుతోంది. అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో నిర్మిస్తున్నారు. ఈ నెల 18న సినిమా షూటింగ్ లాంఛ్ కానుంది. ఇక అలానే రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభించుకోనుంది. ఈ సినిమాకి రవి బస్రూర్ స్వరాలు సమకూరుస్తున్నారు.

## సెప్టెంబర్ 1న ఖుషీ విడుదల



సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ సమంత సెప్టెంబర్ 1న ఖుషి మూవీతో ప్రేక్షకుల ముందుకి రానుంది. విజయ్ దేవరకొండ ఈ చిత్రంలో హీరోగా నటించాడు. శివ నిర్వాణ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కిన ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన సంగతి తెలిసిందే. ప్యూర్ లవ్ అండ్ ఫ్యామిలీ డ్రామాగా ఖుషి చిత్రాన్ని శివ నిర్వాణ ప్రేక్షకులకి అందిస్తున్నారు. శాకుంతలం మూవీతో భారీ డిజాస్టర్‌ని ఖాతాలో వేసుకున్న సమంత ఖుషితో సక్సెస్ అందుకోవాలని భావిస్తోంది. సినిమాపైనే కూడా పాజిటివ్ వైబ్ ఉంది. లైగర్ లాంటి డిజాస్టర్ తర్వాత విజయ్ దేవరకొండ నుంచి వస్తోన్న మూవీ ఇది కావడంతో రౌడీ స్టార్ కూడా చాలా హోప్స్ పెట్టుకున్నారు. ఖుషితో పాటు సమంత హిందీలో సిటాడెల్ వెబ్ సిరీస్ కూడా చేస్తోంది. వెబ్ సిరీస్ షూటింగ్ కూడా కంప్లీట్ కావడంతో ఏడాది పాటు యాక్టింగ్ కి దూరంగా ఉంటూ విశ్రాంతి తీసుకోవాలని సమంత భావిస్తోంది. మానసిక ప్రశాంతత కోసం ఇప్పటికే ఆధ్యాత్మిక ప్రదేశాలు తిరుగుతూ దైవదర్శనం చేసుకుంటుంది. అలాగే యోగా, మెడిటేషన్ పై ఫోకస్ చేస్తోంది. మరో వైపు ఇతర దేశాలు వెళ్తూ ప్రకృతి అందాలు ఆశ్వాదిస్తోంది. సినిమాలకి దూరంగా ఉన్న సోషల్ మీడియాలో మాత్రం సమంత యాక్టివ్ గానే ఉంది. తనకి సంబందించిన రెగ్యులర్ అప్డేట్ ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తోంది. తాజాగా సమంత ఇంటరెస్టింగ్ పోస్ట్ పెట్టింది. బొద్దింకని చంపితే హీరో అంటారు. అదే సీతాకోకచిలుకని చంపితే విలన్ అంటారు. ఇక్కడ అందాన్ని బట్టి నైతికత ఆధారపడి ఉంటుంది అంటూ పెట్టిన పోస్ట్ వైరల్ అవుతోంది.

## వరుణ్ తేజ్ కొత్తచిత్రం ఆపరేషన్ వాలెంటైన్

### ఎయిర్‌ఫోర్స్ యాక్షన్ చిత్రంగా తెరముందుకు








మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఎప్పటికప్పుడు తన కథల ఎంపికతో అందరినీ ఆశ్చర్యపరుస్తూనే ఉంటాడు. ఒకే జానర్‌కు కట్టుబడి ఉండకుండా.. డిఫరెంట్ జానర్‌లలో సినిమాలు చేస్తూ జనాల్లో తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్నాడు. ప్రేక్షకులకు సరికొత్త థియేటర్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విధంగా సినిమాలు చేస్తుంటాడు. ప్రస్తుతం ఆయన నటించిన గాండీవధారి అర్జున రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. గరుడ వేగ, కల్కి వంటి అద్భుత సినిమాలు తీసిన ప్రవీణ్ సత్తారు ఈ సినిమాకు దర్శకుడు. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌లు గట్రా సినిమాపై వీర లెవల్లో అంచనాలు క్రియేట్ చేశాయి. మరో రెండు వారాల్లో ప్రేక్షకుల మందుకు రానున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంటుంది. ఇక ఈ సినిమా తర్వాత వరుణ్ ఏయిర్ ఫోర్స్ బ్యాక్‌గ్రాప్‌లో ఓ యాక్షన్ సినిమా చేయబోతున్నాడు. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కిస్తున్న ఈ సినిమా శరవేగంగా జరుపుకుంటుంది. తాజాగా చిత్రయూనిట్ ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ టైటిల్‌ను ప్రకటించారు. ఈ సినిమాకు ఆపరేషన్ వాలెంటైన్ అనే పేరును ఫిక్స్ చేస్తూ టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. యధార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఇండియాస్ బిగ్గెస్ట్ ఏయిర్ ఫోర్స్ యాక్షన్ సినిమాగా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు పోస్టర్‌లో వెల్లడించారు. టైటిల్‌తోనే సినిమాపై విపరీతమైన క్యూరియాసిటీ పెరిగింది. మాజీ మిస్ యూనివర్స్ మానూషీ చిల్లర్ హీరోయిన్‌గా చేస్తున్న ఈ సినిమాలో వరుణ్ ఏయిర్ ఫోర్స్ అధికారిగా కనిపించనున్నాడు. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ సినిమాపై మంచి అంచనాలు నెలకొల్పాయి. భారత వాయుసేన సాహసాల నేపథ్యంతో ఈ సినిమాను దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ హడా తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్నాడు. ఈ సినిమాను ఇదే ఏడాది డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.



## శేఖర్ కమ్ముల దర్శకత్వంలో

## ధనుష్ సరసన రష్మిక మందన్న

దక్షిణాదితో పాటు ఉత్తరాదిన కూడా జోరు చూపిస్తుంది రష్మిక మందన్నా. రెండేళ్ల క్రితం వచ్చిన పుష్పతో జాతీయ స్థాయిలో క్రేజ్ తెచ్చుకుంది. ముఖ్యంగా బాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడింది. ఈ సినిమాతో ఏకంగా మూడు బాలీవుడ్ ప్రాజెక్టులలో నటించే ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ అన్ని ఇండస్ట్రీలలో తెగ బిజీగా మారిపోయింది. ఇక తాజాగా ఈ అమ్మడు తెలుగులో మరో క్రేజీ సినిమాలో భాగం అయింది.సార్‌తో తెలుగులో తిరుగులేని మార్కెట్ క్రియేట్ చేసుకున్న ధనుష్.. ప్రస్తుతం శేఖర్ కమ్ములతో మరో తెలుగు స్ట్రెయిట్ సినిమా చేస్తున్నాడు. ఓ వైపు ఆకాశన్నంటే భవనాలు, మరోవైపు మురికి వాడలు.. వాటి మధ్య నోట్ల కట్టలతో ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. డబ్బుతో ముడిపెట్టిన కథ ఇదని స్పష్టం అయింది. కాగా తాజాగా ఈ సినిమాలో ధనుష్‌కు జోడీగా రష్మిక నటించబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఇప్పటికే నాగార్జున కీలకపాత్ర పోషిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఇప్పుడు రష్మిక కూడా ఈ సినిమాలో భాగం అవడంతో సినిమాపై మాములు హైప్ రాలేదు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. రేపో మాపో సెట్స్ మీదకు కూడా వెళ్లనుంది. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇక ప్రస్తుతం రష్మిక రేయిన్‌బో అనే ద్విభాషా సినిమా చేస్తుంది. శాంత రూబన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మలయాళ నటుడు శాకుంతలం ఫేమ్ దేవ్ మోహన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. దీనితో పాటుగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న యానిమల్ సినిమాలో రణ్‌బీర్‌కు జోడీగా నటిస్తుంది. ఇప్పటికే తనకు సంబంధించిన టాకీ పార్టును పూర్తి చేసుకుంది. ఇవే కాకుండా మోస్ట్ అవేయిటెడ్ మూవీ పుష్ప సీక్వెల్‌లో నటిస్తుంది. ప్రస్తుతం శర వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్.

## హాట్ స్టార్ ట్రాక్ పైకి 'ఆఖరి సచ్' వెబ్ సిరీస్ ..

### ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్ గా తమన్నా!



తమన్నా ఇప్పుడు ఒక వైపున సినిమాలతో .. మరో వైపున వెబ్ సిరీస్ లతో బిజీగా ఉంది. ఆమె నుంచి మరో భారీ వెబ్ సిరీస్ ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతోంది. ఆ వెబ్ సిరీస్ పేరే 'ఆఖరి సచ్'. నిర్వికార్ ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మితమైన ఈ వెబ్ సిరీస్ కి, రాబీ గ్రేవెల్ దర్శకత్వం వహించాడు. ఈ నెల 25వ తేదీ నుంచి ఇది 'హాట్ స్టార్' లో స్ట్రీమింగ్ కానుంది. సౌరవ్ దేవ్ కథను అందించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ లో తమన్నా ప్రధానమైన పాత్రను పోషించింది. ఆమె ఇన్వెస్టిగేటివ్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించనుంది. తన కెరియర్ లో మొదటిసారిగా ఆమె ఈ తరహా పాత్రను పోషించింది. అభిషేక్ బెనర్జీ .. శివిన్ నారంగ్ .. సంజీవ్ చోప్రా తదితరులు ఇతర ముఖ్యమైన పాత్రలలో కనిపించనున్నారు. ఢిల్లీలో ఒకే కుటుంబానికి చెందిన 11 మంది అనుమానాస్పద పరిస్థితుల్లో చనిపోతారు. వాళ్లంతా ఉరేసుకున్నారని రికార్డులు చెబుతుంటాయి. కానీ వాళ్లలో 9 ఏళ్ల నుంచి 71 ఏళ్ల వయసును కలిగినవారు ఉంటారు. ఇది హత్యలా? ఆత్మ హత్యలా? అనే విషయాన్ని తేల్చడానికి 'ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్ 'అన్య'గా తమన్నా రంగంలోకి దిగుతుంది. ఈ కేసు విషయంలో ఆమెకి ఎదురయ్యే సవాళ్లే కథ.

## దుల్కర్ పాన్ ఇండియా స్టార్

### నటుడు నాని స్పెషల్ కామెంట్స్

పాన్ ఇండియా స్టార్ అంటే అది దుల్కర్ సల్మాన్ మాత్రమే..' అంటూ మరో కాంట్రవర్సీకి నటుడు నాని తెరలేపాడు. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ 'కింగ్ ఆఫ్ కోత' ఆగస్ట్ 24న గ్రాండ్‌గా విడుదల కాబోతోన్నది. ఈ నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రానా దగ్గుబాటి, నేచురల్ స్టార్ నాని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాని మాట్లాడుతూ.. దుల్కర్ తన తెలుగు కెరీర్ స్టార్ట్ చేసినదాంట్లో నా వాయిస్ ప్రముఖ పాత్ర వహించింది. తెలుగులో తన కెరీర్ నెక్ట్స్ లెవల్‌కి వెళుతున్న ఈ తరుణంలో నేను ఈ వేడుకలో వుండటం చాలా ఆనందంగా వుంది. దుల్కర్ జర్నీలో నేను కూడా ఒక భాగం అనే ఫీలింగ్ చాలా హ్యాపీగా ఉంది. దుల్కర్ చేస్తున్న చిత్రాలని చూస్తుంటే చాలా గర్వంగా వుంది. పాన్ ఇండియా అనే మాట నాకు పెద్దగా నచ్చదు కానీ నాకు తెలిసిన యాక్టర్స్‌లో పాన్ ఇండియా యాక్టర్ ఎవరైనా ఉన్నారా.. అంటే అది దుల్కర్ మాత్రమే. హిందీ, తెలుగు, తమిళ్, మలయాళం దర్శకులు దుల్కర్ కోసం కథ రాసుకుంటారు. పాన్ ఇండియా యాక్టర్ అనే మాటకు ఇది నిజమైన నిర్వచనమని భావిస్తున్నాను. ఈ సినిమాతో తను నెక్ట్స్ లెవల్‌కి వెళ్లాలని కోరుకుంటున్నానని చెప్పుకొచ్చారు. పాన్ ఇండియా అంటే కేవలం దుల్కర్‌కు మాత్రమే వర్తిస్తుందనేలా నాని మాట్లాడటం ఏమంత బాగాలేదంటూ తెలుగు సినిమా అభిమానులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# భక్తుల ప్రాణ రక్షణే ముఖ్యం

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం - తిరుమల నడక భక్తుల చేతికి కర్ర
- భక్తుల భద్రత కోసం డ్రోన్ల నిరంతర పర్యవేక్షణ
- ఫెన్సింగ్ ఏర్పాటుపై కేంద్ర అటవీశాఖతో చర్చిస్తాం- టీటీడీ హై లెవెల్ కమిటీ కీలక నిర్ణయాలు

(వెంపటి విజయ్ కుమార్ -ప్రశ్న న్యూస్)



చిరుత సంచారం, దాడుల నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంది. నడకమార్గంలో తిరుమలకు వచ్చే ప్రతీ భక్తుడికి ఒక చేతికర్ర ఇవ్వాలని నిర్ణయించింది. వన్యప్రాణుల అధ్యయనం కోసం అటవీశాఖ అధికారులకు టీటీడీ అన్ని విధాలుగా సహకరిస్తుందని భూమన తెలిపారు. భక్తుల రక్షణే మాకు ముఖ్యమని, ప్రతినిత్యం భక్తులు సురక్షితంగా తిరుమలకు వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమల నడకమార్గంలో చిరుత దాడిలో లక్షిత అనే చిన్నారి మృతి చెందిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. భక్తుల భద్రత కోసం మెట్ల మార్గం, ఘాట్‌రోడ్లలో అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా సోమవారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి అపాయం కలగకుండా వారి ప్రాణరక్షణే ధ్యేయంగా పలు నిర్ణయాలు తీసుకున్నామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. కాలినడక మార్గాలు, ఘాట్‌లలో యాత్రికుల భద్రత దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి గృహంలో టీటీడీ ఈవో, ఎస్పీ, అటవీ శాఖ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.అనంతరం ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాల్లో ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే 12 ఏళ్లలోపు చిన్నపిల్లలను వారి తల్లిదండ్రులతో సహా అనుమతిస్తామన్నారు. పెద్దవారిని రాత్రి 10 గంటల వరకు అనుమతిస్తామని చెప్పారు. నడకదారి భక్తులకు సహాయకారిగా ఉండేలా ప్రతి ఒక్కరికీ ఊతకర్ర ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఘాట్ రోడ్లలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ద్విచక్ర వాహనాలను అనుమతిస్తామని తెలిపారు.నడక మార్గంలో వెళ్లే ప్రతి భక్తుడికి ఊతకర్ర ఇస్తామని, భక్తుల భద్రత దృష్ట్యా ఎంతమందినైనా అటవీశాఖ సిబ్బందిని నియమించుకుంటాంమని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రకటించారు. సోమవారం తిరుపతి పద్మావతి అతిధి గృహంలో భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైలెవెల్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు.నెలన్నర క్రితం నడక దారిలో కౌశిక్ అనే బాలుడిపై జరిగిన చిరుత దాడి, లక్షితపై జరిగిన చిరుత దాడి చేసి చంపేసిన ఘటనలతో అప్రమత్తం అయ్యామని తెలిపారు. భవిష్యత్తులో కాలినడకన, ఘాట్ రోడ్డులో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అటవీశాఖ అధికారులతో సమావేశమైనట్లు చెప్పారు. అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గంలో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకే మాత్రమే 15 ఏళ్లలోపు పిల్లలను అనుమతిస్తామన్నారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత చిన్నపిల్లలను అనుమతించేది లేదని స్పష్టం చేశారు. రాత్రి పది గంటల వరకూ పెద్దలకు నడక మార్గంలో అనుమతి ఉంటుందని, నడక మార్గంలో వెళ్లే ప్రతి భక్తుడికి ఒక కర్ర అందిస్తామని భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. అలిపిరి నుండి ఘాట్ రోడ్డులో వెళ్లే ద్విచక్ర వాహనదారులకు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఆరు వరకే అనుమతి ఉంటుందన్నారు. భక్తులను గుంపులుగా నడక మార్గంలో పంపేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. నడక, ఘాట్ రోడ్డులో జంతువులకు తినుబండారాలు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దాదాపు ఐదు వందల ట్రాప్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని, అవసరం అయితే డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తామన్నారు. అవసరం అయితే నడక దారిలో ఫోకస్ లైట్స్‌ను ఉంచాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఫెన్సింగ్ ఏర్పాటుపై అటవీశాఖ అధికారుల నుండి సూచనలు తీసుకున్నామని, కేంద్ర అటవీ శాఖ అధికారులతో ఫెన్సింగ్ ఏర్పాటుపై చర్చిస్తామని కరుణాకర్ రెడ్డి తెలిపారు. అలిపిరి, ఏడో మైలు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని, అప్రమత్తత కార్యక్రమాలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులు ఏవిధంగానైనా తిరుమలకు చేరుకోవచ్చన్నారు.

వన్యమృగాల సంచారం తగ్గుముఖం పట్టే వరకూ ఇవే నిబంధనలు అమలు చేస్తామని వివరించారు.నడకదారుల్లో 500 కెమెరా ట్రాప్ లు ఏర్పాటు చేశామని, అవసరమైతే డ్రోన్లను కూడా వినియోగిస్తామని తెలిపారు. వైల్డ్ లైఫ్ అవుట్ పోస్టులు 24/7 ఏర్పాటు చేసి అనిమల్ ట్రాకర్స్, డాక్టర్లను అందుబాటులో ఉంచుతామన్నారు. రోడ్డుకిరువైపులా 30 అడుగుల దూరం కనిపించేలా ఫోకస్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఫెన్సింగ్ ఏర్పాటుకు అటవీ శాఖ కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తారని, అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ సమావేశంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి, అటవీ శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, శాంతిప్రియ పాండే, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్, డీకే బాలాజీ, తిరుపతి సిసిఎఫ్ పి.నాగేశ్వరరావు, ఎస్వీ జూపార్క్ క్యూరేటర్ ,సి.సెల్వం, తిరుపతి డిఎఫ్ఓ జి.సతీష్, డిఎఫ్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జెండా ఎగరాలి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ ) :** ఆజాదీ అమృత్ మహోత్సవ్‌లో భాగంగా హైదరాబాద్ పాతబస్తీలోని గ్రూప్ సెంటర్ సీఆర్పీఎఫ్ తిరంగా ర్యాలీలో నిర్వహించారు.. ఆగస్టు 15 రోజు దేశవ్యాప్తంగా ఇళ్లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఇలా ప్రతిచోటా జాతీయ జెండా ఎగరేయాలని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ చాంద్రాయణ గుట్ట నుండి చార్మినార్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఇందులో స్థానికులు, స్టూడెంట్స్, టూరిస్టులు, వికలాంగులు, పారిశుధ్య కార్మికులు ఈ ర్యాలీలో పాల్గొని తిరంగా ర్యాలీనీ విజయవంతం చేశారు.. చేతిలోత్రివర్ణ పతాకాలతో ఈ బైక్‌పై ర్యాలీ సాగింది.. ఆ తర్వాత బర్కత్ పురా బీజేపీ కార్యాలయంలో కూడా త్రిరంగా ర్యాలీని కిషన్ రెడ్డి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.. బర్కత్ పురా బీజేపీ సిటీ ఆఫీస్ నుంచి నారాయణ గూడ వీర్ సావర్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా “ఆజాది కా అమృత్ మహోత్సవ” కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరపున అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ రెండు రోజులపాటు దేశంలో ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. దేశంలో ప్రతి ఒక్కరు 75వ స్వాతంత్ర వేడుకలలో భాగ్యసాములు కావాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువకులు తిరంగ యాత్ర మోటార్ సైకిల్ లతో ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారురాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల జిల్లా కేంద్రాలలో 75 మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా చెట్లను నాటే కార్యక్రమాన్ని అమృత వనంగా పేరు పెట్టడం జరిగిందని కిషన్ రెడ్డి వివరించారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకే ఈ కార్యక్రమం చేపడుతున్నామని.. ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని సూచించారు.ప్రపంచంలో భారతదేశం విశ్వ గురువు స్థానంలో ఉండాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆకాంక్షించారు. దేశంలో నిరుద్యోగం,పేదరికం వంటి సమస్యల పరిష్కారం కోసం మోదీ సర్కార్ కృషి చేస్తోందన్నారు. 75ఏళ్ల స్వాతంత్రోత్సవం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా? హైదరాబాద్‌లో నిర్వహించిన తిరంగా ర్యాలీలో ఆయన పాల్గొని..


# రైతు స్థలం కబ్జా

## రైతుకు తెలియకుండా ప్రభుత్వ ఉద్యోగి భార్య పేరిట పట్టా

- 60 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమి కబ్జా చేశారని ఆరోపణ
- ప్రభుత్వ భూమి పట్టా చేయాలి అంటూ సలహా అడిగితే
- ఆధారాలు తీసుకుని తన భార్య పేరున పట్టా చేసుకున్న వాజేడు మాజీ రికార్డు అసిస్టెంట్



**వాజేడు (ప్రశ్న న్యూస్ )** మాజీ రికార్డ్ అసిస్టెంట్ తన అవినీతి ని బయటపెట్టాడు. సహాయం చేయమని కోరినందుకు ఏకంగా స్థలం నే కబ్జా చేసుకున్నాడు దుర్మార్గుడు.ములుగు జిల్లా వాజేడు మండలం అరుణాచలపురం బిట్టు సర్వే నెంబర్ 69/1 ఖాతా నెంబర్ 99 బిసి ఓడ బలిజ రైతు కొప్పుల నరసింహులు కొడుకు వెంకటరత్నం వెంకటరత్నం కొడుకు సుక్కారావు మూడు తరాలుగా సాగు చేసుకుంటూ ప్రభుత్వ భూమి ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. అట్టి భూమి పట్టా చేయించుకోవాలని ప్రయత్నంలో వివిధ వ్యక్తుల సంప్రదింపుల తర్వాత కొప్పుల చుక్కారావు అప్పటి వాజేడు రికార్డు అసిస్టెంట్ గా ఉన్న ఇర్పా పాపారావును సంప్రదించగా నేను ప్రయత్నం చేస్తాను ఆధారాలు ఇవ్వండి అంటూ తీసుకుని అట్టి సర్వే నెంబర్ గల భూమి ని దౌర్జన్యంగా రైతు కు తెలియకుండా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తన భార్య ఇర్పా వెంకట నరసమ్మ పేరు మీద పట్టా చేయించుకుని మమ్మల్ని అనేక విధాలుగా ఆవేదనకు గురిచేస్తూ మానసికంగా వేధిస్తున్నారని అనేక బెదిరింపులకు పాల్పడుతున్నారని కొప్పుల చుక్కారావు మీడియా ముందు వాపోయారు. తమకు న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టర్ ను, రెవెన్యూ అధికారులను వేడుకున్నారు.






Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588